ప్రజాశక్తి

మంగళవారం ఏప్రిల్ 23 2024 | 8 పేజీలు | శ్రీకాకుళం

ప్రజా వ్యతిరేక పార్టీలను ఓడించాలి

(2లో)

సభలో మాట్లాడుతున్న తులసీదాస్

బిజెపికి ఓటమి భయం

- అసహనంతోనే ఇండియా వేదికపై విద్వేష వ్యాఖ్యలు
- అణుకుంపటి తెచ్చింది బిజెపినే
- ఎచ్చెర్లలో ఆ పార్టీని ఓడించండి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.తులసీదాస్

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల మొదటి విడతలో బిజెపికి ఘోరంగా సీట్లు తగ్గిపోయే సంకేతాలు కనిపిస్తుండడంతో, ఆ పార్టీకి ఓటమి భయం పట్టుకుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.తులసీదాస్ అన్నారు. సిపిఎం బలపరిచిన ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ శ్రీకాకుళం నగరంలోని ఏడు రోడ్ల కూడలి వద్ద సోమవారం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఇండియా వేదికకు ఆదరణ పెరుగుతుండడం, మరోవైపు బిజెపికి వ్యతిరేక గాలి (మిగతా...2లో)

ద్వితీయం... 'పది'లం

- 'పది' ఫలితాల్లో రాష్ట్రంలో జిల్లా రెండో స్థానం
- 93.35 శాతం మంది విద్యార్థుల ఉత్తీర్ణత
- బాలికలు ముందంజ
- 94 పాఠశాలల్లో శతశాతం ఉత్తీర్ణత
- 597 మార్కులతో టాపర్‌గా నిలిచిన సంపతిరావు శ్రీకర్
- ముగ్గురికి 596, తొమ్మిది మందికి 595 మార్కులు

శ్రీకర్‌కు స్వీట్ తినిపిస్తున్న తల్లిదండ్రులు

సంపతిరావు శ్రీకర్
597/600

తమ్మినేని సాయి నిఖిత
596/600

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో గతేడాది జిల్లాకు రెండో స్థానం దక్కగా, ఈ ఏడాది ఆ స్థానాన్ని 'పది'లపరుచుకుంది. పార్వతీపురం మన్యం జిల్లా 96.37 శాతంతో ప్రథమ స్థానంలో నిలవగా, 93.35 శాతంతో జిల్లాకు ద్వితీయ స్థానంలో నిలిచింది. పరీక్షలకు 28,745 మంది హాజరు కాగా 26,833 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఫలితాల్లో బాలికలే పైచేయి సాధించారు. పలు యాజమాన్యాల కింద పనిచేస్తున్న పాఠశాలలూ మంచి ఫలితాలను సాధించాయి. బిసి, ఎస్‌సి వసతిగృహాల్లో చదువుకున్న విద్యార్థులు అత్యధిక మార్కులు పొంది సత్తా చాటారు. ఎపి మోడల్ స్కూల్, కెజిబివి పాఠశాలల విద్యార్థులూ ఉత్తమ ఫలితాలు (మిగతా...2లో)

నేడు చంద్రబాబు పర్యటన

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ప్రజాగళం సభల్లో పాల్గొనేందుకు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మంగళవారం జిల్లాకు రానున్నారు. హెలీకాప్టరులో మధ్యాహ్నం 2.40 గంటలకు పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలోని నీలమణిదుర్గ ఆలయం సమీపాన ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. బస్టాండ్ సెంటర్‌లో మూడు నుంచి 4.30 గంటల వరకు నిర్వహించే బహిరంగ సభలో ప్రసంగిస్తారు. 4.45 గంటలకు తిరిగి హెలీప్యాడ్‌కు చేరుకుని, సాయంత్రం 5.05 గంటలకు ఆమదాలవలస పట్టణంలోని సెయింట్ ఆన్స్ హైస్కూల్ వద్ద ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడ్నుంచి 5.15 గంటలకు కృష్ణాపురం జంక్షన్‌కు చేరుకుంటారు. అక్కడ 6 నుంచి 7.30 గంటల వరకు నిర్వహించే బహిరంగ సభలో ప్రసంగిస్తారు. అనంతరం 7.40 బయలుదేరి రోడ్డు మార్గాన శ్రీకాకుళం నగరంలో టిడిపి జిల్లా కార్యాలయానికి 8.10 గంటలకు చేరుకుంటారు. అక్కడ రాత్రి బస చేస్తారు.

ఎన్నికల శిక్షణకు గైర్హాజరు

77 మందికి నోటీసులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

ఇటీవల నిర్వహించిన సాధారణ ఎన్నికల శిక్షణా కార్యక్రమానికి గైర్హాజరైన 77 మంది పోలింగ్ అధికారులపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ చర్యలు తీసుకున్నారు. ఎన్నికల విధులను తెలియజేసేందుకు ఈనెలలో ప్రిసైడింగ్ ఆఫీసర్ (పిఒ), అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ (ఎపిఒ)లకు జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో శిక్షణా తరగతులను ఏర్పాటు చేశారు.

వాటికి 77 మంది గైర్హాజరవడంతో వారిపై క్రమశిక్షణా చర్యల్లో భాగంగా ఎందుకు శిక్షణా తరగతులకు రాలేకపోయారో రెండు రోజుల్లోగా లిఖితపూర్వక వివరణ ఇవ్వాలని నోటీసులు జారీ చేశారు. ముమ్ముందు ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఐదో రోజు 26 మంది నామినేషన్లు

నామినేషన్ పత్రాలను అందజేస్తున్న పరమేశ్వరరావు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఐదో రోజు సోమవారం నామినేషన్లు ఊపందుకున్నాయి. శ్రీకాకుళం పార్లమెంట్ స్థానానికి నలుగురు అభ్యర్థులు నాలుగు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు 22 మంది 28 సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. శ్రీకాకుళం పార్లమెంట్ స్థానానికి ఇండియా ఫోరం బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి పేడాడ పరమేశ్వరరావు, డమ్మీ అభ్యర్థిగా పేడాడ చంద్రశేఖర ఆజాద్ ఒక్కో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. కలెక్టరేట్‌లో రిటర్నింగ్ అధికారి మనజీర్ జిలానీ సమూన్‌కు నామినేషన్ పత్రాలను అందజేశారు. బిఎస్‌పి అభ్యర్థిగా నాయుడిగారి (మిగతా...2లో)

లెనిన్ చిత్రపటానికి నివాళ్లర్పిస్తున్న సిపిఎం నాయకులు

లెనిన్ స్ఫూర్తితో పోరాటాలు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.తులసీదాస్

శ్రీకాకుళం : పోరాట యోధుడు లెనిన్ స్ఫూర్తితో సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.తులసీదాస్ పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు అధ్యక్షతన నగరంలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో లెనిన్ జయంతి సభను సోమవారం నిర్వహించారు. లెనిన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే తొలి సోషలిస్టు విప్లవాన్ని సాధించిన మహా విప్లవ నేత కామ్రేడ్ లెనిన్ అని కొనియాడారు. శ్రామికవర్గ విప్లవ నేత, 20వ శతాబ్దపు గొప్ప మార్క్సిస్టు మేధావి, ప్రపంచంలోనే మొట్టమొదటి శ్రామికవర్గ రాజ్యం సోవియట్ యూనియన్‌ను సాధించిన ఘనత లెనిన్ నాయకత్వానికి దక్కుతుందన్నారు. కష్టపడి సంపద సృష్టించే వర్గాలు రైతులు, కూలీలు, కార్మికులు, మధ్యతరగతి ఉద్యోగులు, వృత్తిదారులు తదితరులకు సంపదపై అధికారం ఉండాలని, అలాంటి వారికే రాజ్యాధికారం కావాలని పోరాడారని గుర్తుచేశారు. అసమానతల్లేని సోషలిస్టు సమాజ నిర్మాణానికి పునాదులు వేశారని తెలిపారు. అమానుషమైన పెట్టుబడిదారీ దోపిడీకి విరుగుడు సోషలిజమేనని ఆయన ఆచరణలో రుజువు చేశారని చెప్పారు. లెనిన్ సిద్ధాంతం యువత బంగారు భవిష్యత్‌కు, భారతదేశ అభ్యున్నతికి మార్గదర్శకం అవుతుందన్నారు. లెనిన్ ఆశయసాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సభలో సిపిఎం నాయకులు బి.కృష్ణమూర్తి, కె.మోహనరావు, వి.జి.కె మూర్తి, కె.శ్రీనివాసు, పి.తేజేశ్వరరావు, ఎ.లక్ష్మి, ఎం.గోవర్ధనరావు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీగా వెళ్తున్న సిపిఎం, ఇండియా ఫోరం నాయకులు

ప్రజా వ్యతిరేక పార్టీలను ఓడించాలి

సిపిఎం రాష్ట్ర నాయకులు సిహెచ్.నర్సింగరావు

ఎచ్చెర్ల : రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపి, ఆ పార్టీతో పొత్తు పెట్టుకున్న టిడిపి, జనసేన పార్టీలను, తొత్తుగా వ్యవహరిస్తున్న వైసిపిని ఈ ఎన్నికల్లో ఓడించాలని సిపిఎం రాష్ట్ర నాయకులు సిహెచ్.నర్సింగరావు పిలుపునిచ్చారు. మండలంలోని చిలకపాలెంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఇండియా ఫోరం అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ సోమవారం బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గం తరతరాలుగా పోరాడి సంపాదించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికులను కట్టు బానిసలుగా బిజెపి ప్రభుత్వం చేసిందని విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రైల్వేజోన్, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వకుండా రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపి దాని మిత్రపక్షాలను ఓడించాలని, ఇండియా ఫోరం బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి కరిమజ్జి మల్లేశ్వరరావును గెలిపించాలని పిలుపునిచ్చారు. బహిరంగ సభ అనంతరం అంబేద్కర్ విగ్రహం నుంచి చిలకపాలెం జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి.తేజేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, నాయకులు సిహెచ్.అమ్మన్నాయుడు, తోనంగి నందోడు, ఎన్.వి రమణ, పి.దుర్గాప్రసాద్, వెలమల రమణ తదితరులు పాల్గొన్నారు.

బిజెపికి ఓటమి భయం

వీస్తుండడంతో మోడీ విద్వేషపూరిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆస్తులన్నీ ముస్లింలకు పంచుతుందని, అర్బన్ నక్సలిజం మనస్తత్వం ఉన్న కాంగ్రెస్ నేతలు మహిళల మంగళసూత్రాలనూ వదలరంటూ రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో మోడీ వ్యాఖ్యానించడాన్ని ఆయన తప్పుపట్టారు. ఎన్నికల షెడ్యూల్ ముందువరకు తమకు 400 సీట్లు వస్తాయని చెప్పుకున్న బిజెపికి, మొదటి దశ ఎన్నికల్లో తత్వం బోధపడిందన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో బిజెపి వంద సీట్లలో అభ్యర్థులను మార్చిందని, మరో వంద సీట్లను ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి కేటాయించిందని తెలిపారు. ఈ 200 సీట్లలో గందరగోళంగా ఉందని కొన్ని కార్పొరేట్ మీడియా సంస్థలే చెప్తున్నాయన్నారు. ఎన్నికల్లో ధరలు, నిరుద్యోగం తీవ్ర ప్రభావం చూపబోతున్నాయని, ఈ అంశాలపైనే ప్రజలు తీర్పు ఇవ్వబోతున్నారని చెప్పారు.

బిజెపి పదేళ్లుగా రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తోందని విమర్శించారు. ప్రత్యేక హోదా, విద్య, వైద్య సంస్థల ఏర్పాటు, పోలవరం ప్రాజెక్టు, కడపలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం వంటి అంశాలను విభజన చట్టంలో పేర్కొన్నా, మోడీ వాటిని నెరవేర్చలేదన్నారు. పైగా 32 మంది బలిదానాలతో సాధించుకున్న ఉక్కు ఫ్యాక్టరీని బిజెపి ప్రభుత్వం అమ్మేయాలని చూస్తోందని చెప్పారు. తనకు 25 ఎంపీ సీట్లను ఇస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తీసుకొస్తానని చెప్పిన జగన్, బిజెపి ప్రభుత్వానికి లొంగుబాటు ప్రదర్శించారని చెప్పారు. మూడు వ్యవసాయ నల్లచట్టాలు, పౌరసత్వ సవరణ చట్టం, ఎన్ఆర్‌సి వంటి అంశాలకు జగన్ పార్టీ ఎంపీలు ఓటేయకపోతే రాజ్యసభలో ఆమోదం పొంది ఉండేవి కావని చెప్పారు. గతంలో చంద్రబాబు అమలు చేసిన విద్యుత్ సంస్కరణలనే బిజెపి ఆదేశాలతో జగన్ ప్రభుత్వమూ అమలు చేస్తోందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర సంబంధాలు, మతసామరస్యం విషయంలో మాజీ ముఖ్యమంత్రి, కీ.శే ఎన్.టి రామారావు గట్టి నిలబడ్డారని, ఇప్పుడు ఆయన పెట్టిన పార్టీ మత విద్వేషాలను రెచ్చగొడుతున్న బిజెపికి లొంగిపోయిందని విమర్శించారు. రాష్ట్రానికి తీవ్ర ద్రోహం చేసిన బిజెపిని, టిడిపి, జనసేన పార్టీలలో నిరంకుశ వైసిపిని ఓడించాలని పిలుపునిచ్చారు.

అణుకుంపటి తెచ్చింది బిజెపినే

జిల్లాకు ప్రమాదకరమైన అణుకుంపటిని తీసుకొచ్చింది బిజెపి ప్రభుత్వమేనని చెప్పారు. మోడీ సొంత రాష్ట్రంలో గుజరాత్‌లోని మితిమిర్దిలో ఏర్పాటు చేయాల్సిన అణువిద్యుత్ ప్లాంట్‌ను అక్కడి ప్రజలు, రైతులు వ్యతిరేకించడంతో, దాన్ని జిల్లాపై రుద్దారని చెప్పారు. బిజెపి ప్రమాదాన్ని ముందు వదిలించుకోవాలని, ఎచ్చెర్ల నుంచి పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థిని ఓడించాలన్నారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు మాట్లాడుతూ మూలపేట నిర్వాసితులకు వైసిపి ప్రభుత్వం అన్యాయం చేస్తే టిడిపి నోరెత్తలేదని విమర్శించారు. వంశధారలో నీరే లేకుంటే ఇచ్ఛాపురం వరకు సాగునీరు అందిస్తామంటూ టిడిపి, వైసిపి ప్రజలకు మాయమాటలు చెప్తున్నాయని విమర్శించారు. జిల్లాలో ఒక సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి లేదని, సర్వజన ఆసుపత్రిలో వైద్యులే లేరన్నారు. శ్రీకాకుళం నగరంలోని కోడి రామ్మూర్తి స్టేడియాన్ని టిడిపి హయాంలో కూల్చారని, వైసిపి ప్రభుత్వమూ దాన్ని పూర్తి చేయలేదన్నారు. జిల్లాల విభజన తర్వాత ఐటిడిఎ లేని జిల్లాగా ఉన్న శ్రీకాకుళంలో దాన్ని ఏర్పాటు చేస్తామని ఏ ఒక్కరూ మాట్లాడడం లేదని విమర్శించారు. సభాధ్యక్షులు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భవిరి కృష్ణమూర్తి మాట్లాడుతూ పదేళ్ల కాలంలో ప్రధాని మోడీ ఒక్క హామీనీ నెరవేర్చలేదని చెప్పారు. సంకల్ప పత్రం పేరుతో మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపికి వైసిపి, టిడిపి, జనసేన అడుగులకు మడుగులొత్తుతున్నాయని చెప్పారు. ఎన్నికల్లో ఎన్‌డిఎ అభ్యర్థులను, నిరంకుశ వైసిపిని చిత్తుచిత్తుగా ఓడించాలని కోరారు.

ద్వితీయం... 'పది'లం

సాధించారు. వ్యక్తిగత మార్కుల్లోనూ పలువురు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. 600 మార్కులకు గానూ 597 మార్కులతో కాశీబుగ్గ శ్రీచైతన్య స్కూల్ విద్యార్థి సంపతిరావు శ్రీకర్ జిల్లా

మొదటి పేజీ తరువాయి

టాపర్‌గా నిలిచాడు. మందస జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన భాగ్యశ్రీ పండిట్, ఎచ్చెర్ల కేశవరెడ్డి స్కూల్ విద్యార్థిని తమ్మినేని సాయి నిఖిత, పాతపట్నం రవీంద్రభారతి స్కూల్‌కు చెందిన అంధవరపు శ్రీశిత 596 మార్కులు సాధించి సత్తా చాటారు. జిల్లావ్యాప్తంగా తొమ్మిది మంది విద్యార్థులు 595 మార్కులు సాధించి టాప్ లేపారు.

మార్చి 18 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించిన పదో తరగతి పరీక్షలకు జిల్లాలో మొత్తం 28,745 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 26,833 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 14,033 మంది బాలికలు పరీక్షలు రాయగా, 13,344 మంది పాసయ్యారు. 95.09 శాతం ఉత్తీర్ణత సాధించారు. 14,712 మంది బాలురు హాజరు కాగా, 13,489 మంది ఉత్తీర్ణత సాధించారు. 91.69 శాతం మంది పాసయ్యారు. జిల్లావ్యాప్తంగా 1912 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల నుంచి

జిల్లాలో 'పది' ఉత్తీర్ణతా శాతం వివరాలు

సంవత్సరం	హాజరైన విద్యార్థులు	ఉత్తీర్ణత చెందిన విద్యార్థులు	శాతం
2018–19	38,286	36,595	96.58
2019–20 (కరోనా)	38,283	38,283	100
2020–21 (కరోనా)	37,589	37,589	100
2021–22	35,944	28,116	78
2022–23	28,724	24,279	84.53
2023–24	28,745	26,836	93.35

22,587 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, ప్రైవేటు స్కూళ్ల నుంచి 6,395 మంది హాజరయ్యారు. ప్రభుత్వ స్కూళ్లలో ప్రథమ శ్రేణిలో 17,048 మంది, ద్వితీయ శ్రేణిలో 2,629, తృతీయ శ్రేణిలో 856 మంది ఉత్తీర్ణులు కాగా 1825 మంది ఫెయిల్ అయ్యారు. ప్రైవేటు పాఠశాలల్లో 6,110 మంది ప్రథమ శ్రేణి, 147 మంది ద్వితీయ శ్రేణి, 43 మంది తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. 84 మంది ఫెయిల్ అయ్యారు. పోలాకి మండలం విద్యార్థులు 98.24 శాతం ఉత్తీర్ణత సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు.

సత్తా చాటిన రెసిడెన్షియల్ విద్యార్థులు

పదో తరగతి పరీక్షలకు ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ (ఎపిఆర్ఇఐ) సొసైటీ స్కూళ్ల నుంచి 160 మంది పరీక్షలు రాయగా, అంతా పాసై శతశాతం ఫలితాలు సాధించారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎపిఆర్ఇఐ సొసైటీ పాఠశాలల నుంచి 986 మంది 954 మంది (96.75 శాతం) ఉత్తీర్ణులయ్యారు. గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎపిఆర్ఇఐ సొసైటీ స్కూళ్ల నుంచి 75 మంది పరీక్షలు రాయగా 75మంది శతశాతం పాసయ్యారు. గిరిజన సంక్షేమశాఖ నిర్వహిస్తున్న ఆశ్రమ పాఠశాలల నుంచి 668 మంది పరీక్షలు రాయగా, 639మంది (95.66) శాతం పాసయ్యారు.

ఫలితాల్లో 'ఆదర్శ'ంగా నిలిచిన విద్యార్థులు

పదో తరగతి ఫలితాల్లో కస్తూరిబా గాంధీ విద్యాలయాల విద్యార్థినులు సత్తా చాటారు. ఆర్థిక ఇబ్బందులు, తల్లిదండ్రులు కోల్పోయో, వలస వెళ్లడంతో ఆదరించే వారు లేక, ఇతర కష్టాల నడుమ చదువు సాగించి అత్యుత్తమ ఫలితాలు సాధించారు. జిల్లాలోని మొత్తం కెజిబివిల నుంచి 986 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 954మంది (96.75 శాతం) మంది పాసయ్యారు. ఆదర్శ పాఠశాలల నుంచి 1225 మంది పరీక్షలు రాయగా 1217 మంది (99.51 శాతం) ఉత్తీర్ణత సాధించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో 70 శాతం ఉత్తీర్ణత

ప్రభుత్వ పాఠశాలల నుంచి 2,703 మంది పరీక్షలు రాయగా 2347 మంది (86.83 శాతం) పాసయ్యారు. జిల్లాపరిషత్ పాఠశాలల నుంచి మొత్తం 14,287 మంది పరీక్షలు రాయగా 13138 మంది (91.96 శాతం) పాసయ్యారు. మున్సిపల్ పాఠశాలలకు చెందిన 1285 మంది పరీక్షలకు హాజరు కాగా 1054 మంది (82.02 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ప్రయివేట్ అన్ ఎయిడెడ్ స్కూళ్ల నుంచి 6385 మంది పరీక్షలకు హాజరు కాగా 6,300 మంది (98.67 శాతం) ఉత్తీర్ణులయ్యారు.

కార్పొరేట్, ప్రైవేట్ స్కూళ్లకు తీసిపోని విధంగా సర్కారు బడుల విద్యార్థులు సత్తా చాటారు. కోటబొమ్మాళి జెడ్‌పి హైస్కూల్‌కు చెందిన సకలాభక్తుల శ్రీవల్లి 595 మార్కులు, ఎచ్చెర్ల మండలం అల్లినగరం జెడ్‌పి హైస్కూల్ విద్యార్థి ముని మణికంఠ 594 మార్కులు, సారవకోట మండలం బుడితి జెడ్‌పి హైస్కూల్ విద్యార్థి ఎం.మధుశ్రీ 593 మార్కులు సాధించారు. 592 మార్కులు ఐదుగురికి, 591 మార్కులు ముగ్గురు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు సాధించడం విశేషం.

జిల్లా టాపర్‌గా శ్రీకర్

పలాస : పదో తరగతి ఫలితాల్లో కాశీబుగ్గ శ్రీచైతన్య పాఠశాల విద్యార్థి సంపతిరావు శ్రీకర్ 597 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచాడు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సంతకవిటి మండలం వాసుదేవపురానికి చెందిన శ్రీకర్ తండ్రి ఎస్.రామరాజు కాశీబుగ్గ శ్రీచైతన్య కళాశాలలో ఏజిఎం పనిచేస్తుండగా, తల్లి లలిత గృహిణి. జెఇఇ మెయిన్స్ రాసి ఐఐటిలో కంప్యూటర్ సైన్స్ చదవడమే లక్ష్యమని తెలిపాడు.

టాప్ లేపిన సాయి నిఖిత

ఎచ్చెర్ల : కేశవరెడ్డి పాఠశాలకు చెందిన మిట్టు తమ్మినేని సాయి నిఖిత 596 మార్కులతో టాప్ లేపింది. శ్రీకాకుళం నగరం సీపన్నాయుడుపేటకు చెందిన ఆమె తండ్రి రవి రఘునందన్ మృతి చెందారు. తల్లి శాంతి కేశవరెడ్డి పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తోంది. తన తల్లి, అన్ని సబ్జెక్టుల ఉపాధ్యాయుల ప్రోత్సాహం వల్లే తాను మంచి మార్కులు సాధించగలిగానని చెప్పింది.

ఐదో రోజు 26 మంది నామినేషన్లు

రాజశేఖర్, స్వతంత్ర అభ్యర్థిగా ఎద్దు లక్ష్మీనారాయణ తమ నామినేషన్లను దాఖలు చేశారు.

ఇచ్ఛాపురం అసెంబ్లీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థి మురపాల లక్ష్మి నామినేషన్ వేశారు.

పలాస అసెంబ్లీ స్థానానికి వైసిపి అభ్యర్థి సీదిరి అప్పలరాజు రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. డమ్మీ అభ్యర్థిగా ఆయన సతీమణి శ్రీదేవి ఒక సెట్ నామినేషన్ వేశారు.

టెక్కలి అసెంబ్లీ స్థానానికి టిడిపి అభ్యర్థి కింజరాపు అచ్చెన్నాయుడు రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు.

పాతపట్నం అసెంబ్లీ స్థానానికి వైసిపి అభ్యర్థి రెడ్డి శాంతి రెండు సెట్ల నామినేషన్ వేశారు. స్వతంత్ర అభ్యర్థిగా కొయ్యాన గోవిందరావు నామినేషన్ దాఖలు చేశారు.

శ్రీకాకుళం అసెంబ్లీ స్థానానికి టిడిపి అభ్యర్థి గొండు శంకర్ రెండు సెట్ల నామినేషన్ వేశారు. డమ్మీ అభ్యర్థిగా ఆయన సతీమణి గొండు స్వాతి నామినేషన్ వేశారు. ఇండియా ఫోరం బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి అంబటి కృష్ణారావు రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు.

ఆమదాలవలస అసెంబ్లీ స్థానానికి వైసిపి అభ్యర్థి తమ్మినేని సీతారాం రెండు సెట్లు, ఆయన తనయుడు చిరంజీవి నాగ్ డమ్మీ అభ్యర్థిగా నామినేషన్లు వేశారు. ఇండియా ఫోరం బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి సనపల అన్నాజీరావు, బిఎస్‌పి అభ్యర్థి లావు సోమేశ్వరరావు, జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ అభ్యర్థిగా గురుగు రేవతి, స్వతంత్ర అభ్యర్థిగా సనపల సురేష్‌కుమార్ నామినేషన్లు దాఖలు చేశారు.

ఎచ్చెర్ల అసెంబ్లీ స్థానానికి ఇండియా ఫోరం బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి కరిమజ్జి మల్లేశ్వరరావు, డమ్మీ అభ్యర్థిగా కరిమజ్జి రమేష్, పిరమిడ్ పార్టీ అభ్యర్థి కోనేటి నీలాచలం, జైభారత్ పార్టీ బర్రి కొర్లయ్య నామినేషన్లు వేశారు.

నరసన్నపేట అసెంబ్లీ స్థానానికి వైసిపి అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్, ఇండియా ఫోరం బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి మంత్రి నర్సింహమూర్తి, నవరంగ్ కాంగ్రెస్ అభ్యర్థి కాయ కామేశ్వరి నామినేషన్లు వేశారు.

సత్తా చాటిన సర్కారు బడులు

కార్పొరేట్, ప్రైవేట్ స్కూళ్లకు తీసిపోని విధంగా సర్కారు బడుల విద్యార్థులు సత్తా చాటారు. పలు యాజమాన్యాల కింద పనిచేస్తున్న పాఠశాలల విద్యార్థులు మంచి ఫలితాలను సాధించాయి కోటబొమ్మాళి జెడ్‌పి హైస్కూల్‌కు చెందిన సకలాభక్తుల శ్రీవల్లి 595 మార్కులు, ఎచ్చెర్ల మండలం అల్లినగరం జెడ్‌పి హైస్కూల్ విద్యార్థి ముని మణికంఠ 594 మార్కులు, సారవకోట మండలం బుడితి జెడ్‌పి హైస్కూల్ విద్యార్థి ఎం.మధుశ్రీ 593 మార్కులు సాధించారు. 592 మార్కులు ఐదుగురికి, 591 మార్కులు ముగ్గురు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు సాధించడం విశేషం.

కోటబొమ్మాళి : 595 మార్కులు సాధించిన శ్రీవల్లికి స్వీట్ తినిపిస్తున్న ఎంఇఒలు

ప్రజాశక్తి- రణస్థలం

రణస్థలం మండల కొండములగాం ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. సోమవారం విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో 100 మంది విద్యార్థులకు గాను 100 మంది ఉత్తీర్ణత సాధించారు. 600 మార్కులకు గాను కె.శిరీషా 591, వి.కిరణ్ 589, సుఫియా సహీన్ 588, పి.ధనుష్ 588 మార్కులు సాధించారు. అలాగే 580 మార్కులు దాటిన వారు 14 మంది, 550 మార్కులు పైబడి 46 మంది, 500 మార్కులు పైబడిన వారు 36 మంది ఉన్నారని ప్రిన్సిపాల్ పి.శ్రీధర్ తెలిపారు. విద్యార్థులకు ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

బూర్జ: పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థినిలు సత్తా చాటారు. మండలంలోని ఒవిపేట ఆదర్శ పాఠశాలలో 97 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా 97 మంది విద్యార్థులు ప్రథమ స్థానంలో ఉత్తీర్ణులైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసరావు తెలిపారు. ఇందులో చింతాడ అనన్యశ్రీ 581, డి.పవిత్ర 581, కె.పూర్ణిమ 578 మార్కులతో మండలంలోని అగ్ర స్థానంలో నిలిచారన్నారు.

పొందూరు: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలోని ఎపి మోడల్‌స్కూల్‌లో 95మంది విద్యార్థులకు 95 మంది ఉత్తీర్థత సాధించినట్లు ప్రిన్సిపాల్ హెచ్.ప్రభాకర్ తెలిపారు. ఎ.పవిత్ర 590, ఎ.వైశాలి 572, జి.అవినాష్ 572 మార్కులను సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించడంపై విద్యార్థులకు అభినందనలు తెలిపారు. లోలుగు కెజిబివి పాఠశాలలో 40 మంది విద్యార్థులకు 38 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ రేజేటి సౌమ్య తెలిపారు. పి.భార్గవి 556 మార్కులు సాధించింది. కింతలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 141 మంది విద్యార్థులకు 139 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు హెచ్‌ఎం గోవిందరాజులు తెలిపారు. కూన నాగలక్ష్మి 590, గుంటముక్కల గుణశేఖర్ 585, పైడి సుష్మ, కిల్లాన జ్యోతికలు 583 మార్కులు సాధించారు. పొందూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 251 మంది విద్యార్థులకు 191 మంది ఉత్తీర్ణులైనట్లు హెచ్‌ఎం పి.వెంకటరావు తెలిపారు. ఆనెం అఖిలేశ్వర్ 576, మెండ జ్యోత్స్న 571 మార్కులు సాధించారు. తాడివలస జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 58 మంది విద్యార్థులకు 58 మంది ఉత్తీర్ణులై శతశాతం ఫలితాలను సాధించినట్లు హెచ్‌ఎం బల్ల కంఠయ్య తెలిపారు. సీపాన దీపిక 577, మెట్ట లక్ష్మి 572, కూన రేవతి 570 మార్కులు సాధించారు. తోలాపి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 17 మందికి 17మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్టు హెచ్‌ఎం వి.సత్యరాజు తెలిపారు. బి.కుసుమ 586 మార్కులు సాధించినట్టు తెలిపారు. లోలుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 117 మంది విద్యార్థులకు 94 మంది ఉత్తీర్ణులైనట్టు హెచ్‌ఎం సంజీవరావు తెలిపారు. బి.పవిత్ర 568, వి.అభిలాష్ 555 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. పిల్లలవలస జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 43 మంది విద్యార్థులకు 39 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు హెచ్‌ఎం ఎస్.కాసులబాబు తెలిపారు. గురుగుబెల్లి జయలక్ష్మి 566, పేడాడ దీపిక 562, వావిలపల్లి దివ్య 560 మార్కులు సాధించినట్లు తెలిపారు.

లావేరు: మండలంలోని మురపాక కెజిబివి పాఠశాల పదోతరగతి పరీక్షల ఫలితాల్లో మంచి ఫలితాలు సాధించినట్లు పాఠశాల ప్రత్యేకాధికారిణి బల్లా సుధారాణి తెలిపారు. పాఠశాల నుంచి 41 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 39 మంది ఉత్తీర్ణులయ్యారు. షన్ముఖ ప్రియ 578, జి.చందన 576, పి. పావని 572 మార్కులు సాధించి సత్తా చాటారు. ఉత్తమ ఫలితాలు రావడంతో విద్యార్థులను పలువురు అభినందించారు.

ఆమదాలవలస: 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో ఆమదాల వలస పట్టణం, మండలానికి చెందిన ప్రభుత్వ, ప్రైవేటు, ఉన్నత పాఠశాలల్లో 9 పాఠశాలల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలం పట్టణ పరిధిలో 24 ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాల ఉండగా వీటిలో భవిత మోడల్ స్కూల్, అశోక పబ్లిక్ స్కూల్, రవీంద్ర భారతి, ఎస్‌విఎస్, శ్రీ సాయిరాం, శ్రీ వాణి విద్యానికేతన్, సెయింట్ ఆన్స్, సన్రైజ్ ప్రైవేటు పాఠశాలలతో పాటు వంజంగి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణ సాధించారు. 24 పాఠశాల నుంచి 1033 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరు కాగా వీరిలో 971 మంది ఉత్తీర్ణులయ్యారు. సరుబుజ్జిలి మండలంలోని 10 ప్రైవేట్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 337 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 316 మంది ఉత్తీర్ణులయ్యారు. గోనెపాడు, కాగితాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాటు రొట్టవలస, కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు.

జి.సిగడాం: మండలంలో పలు పాఠశా లల్లో పది ఫలితాల్లో విద్యార్థులు విజయకేతనాన్ని ఎగరవేశారు. స్థానిక ఎపి మోడల్ స్కూల్‌లో శతశాతం ఉత్తీర్ణత సాధించారు. నవర ప్రదీప్ కుమార్ 580, ధర్మాన గ్రీష్మ 577, హేమ దీపిక 576, అలాగే 500 మార్కులు సాధించిన వారు 45 మంది ఉన్నట్టు ప్రిన్సిపాల్ అన్నా శ్యామ్యూల్ ప్రకటనలో తెలిపారు.

స్థానిక మండల కేంద్రం కెజిబివిలో కె.వెన్నెల 548, నీలవేణి 536, శ్రీలక్ష్మి 534 మార్కులు సాధించగా 90 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ ఉషారాణి తెలిపారు. అలాగే జి.సిగడాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 563 మార్కులు వి.యోగి సాధించినట్టు హెచ్‌ఎం నరసింహమూర్తి తెలిపారు. మండలంలో సంతవురిటి 87శాతం, దేవరవలస 78 శాతం, ఎందువ 82 శాతం, బాతువ 85 శాతం, డి.బొండపల్లి 81 శాతంతో ఉత్తీర్ణత సాధించారు.

కోటబొమ్మాళి: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో కోటబొమ్మాళి జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన సకలాభక్తుల శ్రీవల్లి (595/600) జిల్లాలో ద్వితీయ స్థానం సాధించింది. శ్రీవల్లికి ఎంఇఒలు సంపతిరావు అప్పలరాజు, ఎల్.వి.ప్రతాప్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందరావులు సన్మానించి, అభినందనలు తెలియజేశారు. ఇలాగే ప్రయివేటు పాఠశాలలకు కంటే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకే అధిక మార్కులు వచ్చాయని వారు తెలిపారు.

రణస్థలం : విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

నౌపడ: సంతబొమ్మాళి మండలంలోని 12 ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో మంచి మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. ఈ ఏడాది 709 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా, 686 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు. మండలంలో 89 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. మండల టాపర్‌గా బోరుభద్ర హైస్కూల్ నుంచి జవ్వాది జాహ్నవి 587 మార్కులు సాధించింది. అదే పాఠశాల నుంచి చెక్క సంధ్య 583, పందిరి ఓంకార్ 580 మార్కులు సాధించారు. దండు గోపాలపురం హైస్కూల్లో 81 మంది పరీక్షలు రాయిగా, 74 మంది ఉత్తీర్ణులైనారు. అప్పిని కీర్తన 579, అలజంగిల్ షణ్ముఖప్రియ 575, లమ్మత ధృవ 570 మార్కులు సాధించారు. నౌపడ హైస్కూల్ నుంచి 96 మంది విద్యార్థులు 98 శాతం ఉత్తీర్ణులయ్యారు. షావుకారి శ్వేత 585, ఉప్పాడ ప్రగతి 578, నీలాపు కార్తీక్ 576 మార్కులు సాధించారు.

కంచిలి : మండలంలోని 13 పాఠశాలల్లో 687 మంది పదో తరగతి విద్యార్థులు పరీక్షలు రాయిగా, 611 మంది ఉత్తీర్ణులయ్యారు. ముండల ఉన్నత పాఠశాలకు చెందిన శ్రీనుపాత్రో మండలంలో అత్యధికంగా 589 మార్కులు సాధించాడు. జలంత్ర కోట పాఠశాలకు చెందిన మురళి గౌడ్ 586 మార్కులు, డిజిపురం పాఠశాలకు చెందిన గన్ని నిర్మల 582 మార్కులు, రాజశ్రీ నాయక్ 580 మార్కులు సాధించారు. ఎమ్మెస్‌పల్లి మోడల్ స్కూల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. పాఠశాలకు చెందిన కాయ సంధ్య అత్యధికంగా 579 మార్కులు సాధించింది. వీరికి ఎంఇఒ రాంప్రసాద్ అభినందనలు తెలియజేశారు.

కవిటి: మండలంలో 23 పాఠశాలల నుంచి 1083 మంది పదో తరగతి పరీక్షలకు హాజరు కాగా, వారిలో 990 మంది ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఇఒ ధనుంజయ మజ్జి తెలిపారు. మండలంలోని సహలలపుట్టుగలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రాజపురంలోని ఎపి ఆదర్శ పాఠశాల, డిజి పుట్టుగ, కొత్త కొజ్జరియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, బెలగాంలోని ఆర్కె ప్రయివేట్ పాఠశాల, కవిటిలోని ఎస్విజె పాఠశాలలు శతశాతం ఫలితాలు సాధించాయి. సహలాలపుట్టుగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఈర రేష్మ 582 మార్కులతో మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించగా, బొరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన శిలగాపు సౌమ్యశ్రీ 581 మార్కులతో మండల స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచింది. వీరికి ఎంఇఒ ధనుంజయ మజ్జి, అపోటా రాష్ట్ర కార్యదర్శి బృందావన్ దళాయి అభినందనలు తెలిపారు.

ఎచ్చెర్ల : మండలంలోని సంతసీతారాంపురం నందలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి ఫలితాల్లో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.జయలక్ష్మి తెలిపారు. 29 మంది విద్యార్థులకు గాను 13 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారని అన్నారు. 572 మార్కులతో కంప పూజిత ప్రథమ, 552 మార్కులతో టి.చాందిని ద్వితీయ, 539 మార్కులతో గొలగన హారిక తృతీయస్థానాలు సాధించారని తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ అప్పలగురువు, ఉపాధ్యాయులు అభినందించారు.

నందిగాం: మండలంలోని 14 జిల్లా పరిషత్ ఉన్నత, రెండు గిరిజన ఆశ్రమ, ఒక సాంఘిక సంక్షేమ గురుకుల, కస్తూరిబా గాంధీ పాఠశాలల్లో మొత్తం 563 మంది విద్యార్థుల పదో తరగతి పరీక్షకు హాజరు కాగా, 536 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. కెజిబివి, నర్సిపురం జిల్లా పరిషత్ ఉన్నత, రౌతుపురం గిరిజన ఆశ్రమ, జైపురం జిల్లా పరిషత్ ఉన్నత, కవిత అగ్రహారంలో పాఠశాలలో శాత

అనన్యశ్రీ, పవిత్ర, పూర్ణిమ, నాగలక్ష్మి, పవిత్ర
షణ్ముకప్రియ, జి.చందన, ఎన్.ప్రదీప్, డి.గ్రీష్మ, పూజిత

శాతం ఉత్తీర్ణత సాధించాయి. కవిటి అగ్రహారంలో జి.సోనియా 576 మార్కులతో మండలంలో ప్రథమ, పెద్దతామరపల్లి పాఠశాలలో బి.జాబ్స్న 571 ద్వితీయ, తురకలకోట పాఠశాలలో ఎస్.మోక్ష 570 మార్కులతో తృతీయ స్థానాలు సాధించారు.

వజ్రపుకొత్తూరు : మండలంలోని వజ్రపుకొత్తూరు పశు వైద్యశాలలో పశువైద్యాధికారిగా సేవలు అందిస్తున్న మెట్ట పాపారావు కుమారుడు మెట్ట వెంకట సాయి సరాగ్ 585, మండలంలోని అక్కుపల్లి, బాతుపురం, డోకులపాడు, గరుడభద్ర, మెట్టూరు, ఒంకులూరు, అక్కుపల్లి గురుకుల పాఠశాలల విద్యార్థులు శత శాతం ఫలితాలు సాధించారు. అమలపాడు, పాతటెక్కలి పాఠశాలలు నుంచి వి.దేవికారాణి, కె.కావ్య 577/600లతో మంచి మార్కులు సాధించారు. నగరంపల్లి పాఠశాల సీతాపురానికి చెందిన తమ్మినాన మనీ షా 575/600 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు.

మెళియాపుట్టి : పదో తరగతి ఫలితాల్లో కొసమాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ సాధించారు. పాఠశాలకు చెందిన మామిడి సోనియా 592 మార్కులతో మండల స్థాయిలో ప్రథమ, బోయిలవలస 587 మార్కులతో ద్వితీయ, బొచ్చు క్రాంతికిరణ్ 583 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. పి.ఎల్.పురం, నేలబొంతు జిటిడబ్ల్యు, బందపల్లి, పెద్దమడి పాఠశాలల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించాయి. మండల టాపర్‌గా నిలిచిన సోనియాది వసుంధర గ్రామం. ఆమె తండ్రి మామిడి గోవిందరావు వ్యవసాయ పనులు చేస్తుంటారు. తల్లి గృహిణి.

పలాస : పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న మేఘన మహరణ 592 మార్కులు, జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలలో వై.స్వాతి 590 మార్కులు, బొడ్డపాడు ఉన్నత పాఠశాలలో జె.ఇందు 577 మార్కులు, బ్రహ్మణతర్లా ఉన్నత పాఠశాలలో లోకనాథం వెన్నెల 563 మార్కులు, చినబాడాం ఉన్నత పాఠశాలలో ఎం.ప్రణీత్రారాజు 576 మార్కులు, కాశీబుగ్గ ఉన్నత పాఠశాలల్లో టి.నాగసాయి పూజిత్ 585 మార్కులు, రంగోయి ఉన్నత పాఠశాలలో జి.సంధ్య 555 మార్కులు, రెంటికోట ఉన్నత పాఠశాల గీతాంజలి పాణిగ్రాహి 575 మార్కులు, పెదంచ ఉన్నత పాఠశాలలో పి.కుమారస్వామి 537 మార్కులు, టెక్కలిపట్నం ఉన్నత పాఠశాలలో పి.రూప 561 మార్కులు సాధించి ప్రథమస్థానంలో ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 89 శాతం ఉత్తీర్ణత సాధించారు.

సోంపేట : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల నుంచి 897 మంది పరీక్షలు రాయిగా 798 మంది ఉత్తీర్ణులయ్యారు. అలాగే ప్రయివేటు పాఠశాలల నుంచి 180 మంది పరీక్షలు రాయిగా, 179 మంది ఉత్తీర్ణులయ్యారు.

ఇచ్ఛాపురం : పది పరీక్షా ఫలితాలలో పురుషోత్తంపురం ఆదర్శ పాఠశాలలో 92 మందికి గాను, 89 మంది ఉత్తీర్ణత సాధించారు. అత్యధికంగా పులి శ్రావణి 556, లోహిత పాత్రో 555, గానాల రేష్మా 549, దాట్ల భార్గవ్‌రామ్ 534, పొరిడా సంగీత 534, పండి జయలక్ష్మి 530 మార్కులు సాధించారు. విజేతలకు ప్రిన్సిపాల్ దుంపల వైకుంఠరావు, అధ్యాపకులు అభినందించారు.

పోలాకి: మండలంలోని ఈదులవలస ఎపి మోడల్ స్కూల్‌లో 96కి 96 మంది, పోలాకి కెజిబివి, అంపలాం హైస్కూల్, దీర్ఘాశి, గొల్లలవలస హైస్కూల్ విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే బాలుర ఉన్నత పాఠశాల 98.8, పిర్యాగ్రహారం హైస్కూల్ 93.3, ఈదులవలస హైస్కూల్ 95.6, గుప్పిడిపేట హైస్కూల్ 90.9, కోడూరు హైస్కూల్ 94 శాతం, మబగాం హైస్కూల్ 95.5, శాతం ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఎంఇఒ లింగరాజు, ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

సంతబొమ్మాళి : మండలంలోని కెజిబివి, సంతబొమ్మాళి, వడ్డివాడ, వల్లేవలస, బోరుభద్ర ఉన్నత పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాతమేఘవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 96 శాతం, కొల్లిపాడు 94 శాతం, జగన్నాథపురం 83 శాతం ఉత్తీర్ణత సాధించాయి. బోరుభద్ర ఉన్నత పాఠశాలకు చెందిన జవ్వాది జాహ్నవి 587 మార్కులు సాధించి మండలంలో టాపర్‌గా నిలిచింది.

ప్రజాశక్తి
www.prajasakti.com
శ్రీకాకుళం
మంగళవారం
23-4-2024

సిక్కోలు విద్యార్థుల సత్తా

'విశ్వశాంతి' విజయదుందుభి

ఆర్.సందీప్ (594)

సిహెచ్.దేవిశ్రీ దిలీప్ (591)

మెట్ట సత్య శ్రీ (590)

ఎన్.సాయి కుమార్ (590)

ప్రజాశక్తి- పోలాకి

ఈ ఏడాది పదో తరగతి పరీక్షా ఫలితాల్లో స్థానిక విశ్వశాంతి హైస్కూల్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి విజయ దుందుభి మోగించారు. 150 మంది విద్యార్థులకు 150 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో ఆర్.సందీప్ 594, సిహెచ్.దేవిశ్రీదిలీప్ 591, మెట్ట సత్యశ్రీ 590, ఎన్.సాయికుమార్ 590, మార్కులు సాధించారు. అలాగే 590 మార్కులకు పైబడిన వారు నలుగురు, 580 మార్కులకు పైబడిన వారు 18 మంది, 570 మార్కులకు పైబడిన వారు 29 మంది, 500 మార్కులకు పైబడిన వారు 108 ఉన్నారని పాఠశాల వ్యవస్థాపకులు మెట్ట జనార్ధనరావు తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు డైరెక్టర్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

'సెయింట్ జూడ్స్' విజయభేరి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగరంలోని విశాఖ బి కాలనీలో ఉన్న సెయింట్ జూడ్స్ స్కూల్ 10వ తరగతి ఫలితాల్లో విజయకేతనం ఎగరవేశారు. స్కూల్ టాపర్ సిహెచ్ వర్షిణి 581 మార్కులు సాధించింది. 550 పైబడి ఏడుగురు విద్యార్థులు, 500 పైబడి 12 మంది మార్కులు సాధించారు. సబ్జెక్టు వైజ్ అత్యధిక మార్కులు మ్యాథ్స్‌లో 100, ఇంగ్లీష్ 99, తెలుగులో 99, హిందీలో 96, సైన్స్‌లో 99, సోషల్‌లో 99 మార్కులు సాధించారు. పరీక్షకు హాజరైన వారు 16మంది శతశాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ బి.చంద్రమోహన్ తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులకు, విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ బి.చంద్రమోహన్ అభినందించారు.

అభినందిస్తున్న ప్రిన్సిపాల్ చంద్రమోహన్

'భవిత' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- ఆమదాలవలస

యు.నిహారిక (571)

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో పట్టణంలోని భవిత హైస్కూల్ విద్యార్థులు తమ సత్తా చాటారు. పాఠశాలకు చెందిన యు.నిహారిక 571 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచింది. అలాగే కె.మోహిత 570, కె.కావ్యశ్రీ 564, సిహెచ్ అజయ్ కుమార్ 562, పి. అఖిల్ 558 మార్కులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ సువ్వారి మురళీధరరావు తెలిపారు. పాఠశాల నుంచి 19 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైనట్లు పేర్కొన్నారు. అలాగే 550 మార్కులు దాటి ఐదుగురు, 500 మార్కులు దాటి 9 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. వీరిని డైరెక్టర్ సువ్వారి సునీత, హెచ్‌ఎం కె.వెంకటేశ్వరరావు అభినందించారు.

హర్షితను అభినందిస్తున్న డైరెక్టర్ వెంకటేశ్వరరావు

మెరిసిన శ్రీవాణి విద్యార్థులు

ప్రజాశక్తి- ఆమదాలవలస

మండల పరిధిలోని గాజుల కొల్లివలస వద్ద నున్న శ్రీవాణి హైస్కూల్ విద్యార్థులు సోమవారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మెరుగైన ఫలితాలు సాధించి అబ్బుర పరిచారు. మండలం, పట్టణ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల కంటే శ్రీవాణి హైస్కూల్‌కు చెందిన కూన హర్షిత 600 మార్కులకు 587 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. అలాగే ఇదే హైస్కూల్‌కు చెందిన 29 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 19 మంది విద్యా ర్థులు 500 మార్కులకుపైగా సాధిం చి ఉత్తమ ఫలితాలను సాధించారు. విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దిన పాఠశాల యాజమాన్యానికి విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపా రు. అలాగే అత్యధిక మార్కులు సాధించిన కూన హర్షితకు పుష్పగుచ్ఛం అందించి శ్రీవాణి హైస్కూ ల్ డైరెక్టర్ బి. వెంకటేశ్వరరావు, కరస్పాండెంట్ బి. నారాయణమూర్తి, హెచ్‌ఎం బి.సంపత్ కుమార్, ఉపాధ్యాయులు కె.శ్రీరాములు, జి.హరిబాబు, బి. ప్రణవి, అప్పలనాయుడు, బి.తరుణ్, ఇందుమతి, భవాని, ప్రసన్న, వెంకటలక్ష్మి అభినందించారు.

'మహర్షి' విద్యార్థుల సత్తా

కొత్తూరు : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మహర్షి ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తాచాటారు. కొవ్వాడ శృతి 595 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. సిరుసువాడకు చెందిన ఆమె తండ్రి భవన నిర్మాణ మేస్త్రీగా పనిచేస్తున్నారు. శృతికి తల్లిదండ్రులు స్వీట్ తినిపించి ఆనందం వ్యక్తం చేశారు. అలాగే రాయగయేల్ శిరీష్ 586, వి.వైష్ణమావి 585, బి.అనిత 584 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ ఎం.రాంబాబు తెలిపారు. 500 పైబడి 20 ఉత్తీర్ణత సాధించారని అన్నారు. 35 మంది పరీక్ష రాయగా శతశాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

స్వీట్ తినిపిస్తున్న తండ్రి

అభ్యర్థుల ముందు సవాల్

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

డివిజన్ కేంద్రమైన టెక్కలి నియోజకవర్గం పాలకులు మూడు పార్టీ అభ్యర్థులు ఐదేళ్ల పరిపాలన చేసినా సమస్యలన్నీ పరిష్కార కాలేదు. మరలా పాత అభ్యర్థులే పోటీ చేయడంతో సమస్యలు ఏం చెప్తారని ప్రజలు ఎదురుచూస్తున్నారు. 2007లో మాజీ సిఎం వై.ఎస్.రాజశేఖరరెడ్డి అఫ్‌షోర్ శంకుస్థాపన చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ పనులు నత్తనడకన సాగుతున్నాయి. వైఎస్ఆర్ మరణాంతరం ముఖ్యమంత్రి కిరణ్ కుమార్‌రెడ్డి ప్రాజెక్టును దృష్టి సారించలేదని అన్నది సత్యం. కృపారాణి కేంద్ర మంత్రిగా ఉన్నారు. అయినా పనులు ముందుకు సాగలేదు. అలాగే టిడిపి 2014లో అధికారం వచ్చినా ఆఫ్‌షోర్ ప్రాజెక్టు పర్యాటనలే తప్ప పనుల పూర్తికి చర్యలు చేపట్టలేదు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ పనులపై కొంత వరకు పనులు చేపట్టారు. రూ.125 కోట్లతో అంచనా రూ.850 కోట్లకు పెరిగింది. దీంతో ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. ప్రభుత్వాలు మారు తున్నా పనులు ముందుకు సాగడం లేదు.

నత్తనడకన ఆఫ్‌షోర్ పనులు

వంశధార ప్రధాన కాలువ సిసి లైనింగ్ చేస్తామని హామీలు చెప్పడమే తప్ప ఆచరణలోకి పెట్టడం విఫలమయ్యారనే చెప్పాలి. శివారు సాగు భూములకు సాగునీరు అందజేస్తుమని పాలకులు చెప్పినా... టెక్కలి వరకే పరిమితమైంది. టెక్కలి మండలం కూడా కొన్ని ప్రాంతాల సాగునీరు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. టిడిపి హయాంలో నీరు-చెట్టు కింద కాలువల్లో పేరుకుపోయిన పూడికతీత కోసం వేల కోట్లు ఖర్చు చేసినా... ఆ నిధులు కార్యకర్తలకే లబ్ధి చేకూరిందన్న ఆరోపణలు వినిపించాయి. వైసిపి ప్రభుత్వం రూ.850 కోట్లతో ప్రతిపాదన సిద్ధం చేసినా ఆచరణకు నోచుకోలేదు.

టెక్కలిలో తాగునీటి ఇక్కట్లు

టెక్కలి మేజర్ పంచాయతీ 30 వేల జనాభా ఉన్నారు. 2011లో అప్పటి కేంద్ర మంత్రి కృపారాణి రూ.3 కోట్లతో తాగునీరు పథకం ఏర్పాటు చేశారు. పనులూ పూర్తయ్యాయి. టిడిపి ప్రభుత్వం వచ్చన తర్వాత పథకం ప్రారంభించి నీటిని సరఫరా చేస్తున్నారు. అయినా పూర్తిస్థాయిలో తాగునీరు సరఫరా కావడం లేదు. దీంతో తాగునీరు అందక పలు వీధుల్లోని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జలజీవన్ మిషన్ ద్వారా రూ.50 శాతం కేంద్ర ప్రభుత్వం బరిస్తూ... 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. కొన్ని వీధుల్లో ఇంటింటికీ కుళాయి ఏర్పాటు చేశారు. వాటి ద్వారా అంతంతమాత్రమే నీరు రావడంతో అవస్థలు తప్పడం లేదు. వీటిపి అభ్యర్థులు ఏమి హామీలిస్తారో, అధికారంలోకి వచ్చిన తరువాత ఎలా అమలు చేస్తారో వేచి చూడాలి.

వంశధారలో పేరుకుపోయిన పూడికలు

సత్తా చాటిన 'స్వర్ణభారతి'

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో స్థానిక స్వర్ణ భారతి విద్యా సంస్థల విద్యార్థులు విజయభేరి మోగించారు. టి.రోజా (591/600) మార్కులు సాధించి నియోజకవర్గంలో మొదటి స్థానం, ఆదిత్య సాయి కుమార్ 580, మార్కులు సాధించారు. ఇంతటి ఘన విజయం అందించటంపై స్థానిక స్వర్ణభారతి విద్యా సంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి అభినందించారు. వరసగా మూడో సంవత్సరం కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించినందుకు అధ్యాపక బృందాన్ని అభినందించారు.

రోజాకు స్వీట్ తినిపిస్తున్న తులసీదాస్‌రెడ్డి

'ప్రయివేటు' విద్యార్థుల హవా

పలాస : మదర్ థెరిస్సా హైస్కూల్‌లో బి.కీర్తి 589 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది. కీర్తిని స్కూల్ చైర్మన్ వజ్జ బాబూరావు, కరస్పాండెంట్ వజ్జ గంగాభవానీలు స్వీట్ తినిపించి అభినందించారు. అలాగే భాష్య పాఠశాలలో టి.సృజన 585 మార్కులు, గౌతమి హైస్కూల్లో బి.సంజాయ్ 582 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. కాశీబుగ్గ లిటిల్ ఎజెంట్స్ పాఠశాలలో ఆర్.నవదీప్, టి.గాయత్రిలు 583 మార్కులు చొప్పున్న సాధించారు. మేధా హైస్కూల్లో వై.సాయిప్రియ 585 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచారు. నారాయణ టెక్నో హైస్కూల్లో ఎన్.తనుశ్రీ 591 మార్కులు సాధించారు. శ్రీసాయిశిరీష హైస్కూల్లో కె.ప్రవీణ్ 589 మార్కులు, ఎస్‌బిఎస్ హైస్కూల్లో వి.దేవిశ్రీ ప్రసాద్ 584 మార్కులు, ఎస్‌ఎఫ్‌ఎస్ హైస్కూల్లో జె.హర్షిని 588 మార్కులు, స్మార్ట్ హైస్కూల్లో బి.శ్రీహర్షి 587 మార్కులు, శ్రీగురుకుల విద్యాలయంలో కె.నిఖిల్‌కుమార్ 588 మార్కులు, శ్రీసాయి హైస్కూల్లో పోలాకి భార్గవి 589 మార్కులు, శ్రీసత్యసాయి విద్యావిహార్‌లో పి.సాయిత్ 592 మార్కులు, తపస్వీ హైస్కూల్లో ఎం.నిహాల్ 572 మార్కులు సాధించారు.

కీర్తికి స్వీట్ తినిపిస్తున్న బాబూరావు, గంగాభవాని

ప్రయివేటు స్కూళ్ల విద్యార్థుల ప్రతిభ

శివగణేష్ (564)

సోంపేట : స్థానిక చక్రధర పాఠశాలకు చెందిన పురోహిత సోను 591 మార్కులు, రవీంద్ర భారతి పాఠశాలకు చెందిన డి.లావణ్య 590 మార్కులు, శ్రీనివాస్ విద్యా నిలయం చెందిన కె.నిఖిల్ 583 మార్కులు, వివేకానంద పాఠశాలకు చెందిన జి.శివాని 582 మార్కులు, సోంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన బొమ్మిడి శివ గణేష్ అత్యధికంగా 564 మార్కులు సాధించి పాఠశాలకు ప్రథముడుగా నిలిచాడు.

'రాజ్ శ్రీనివాస్'లో మెరుగైన ఫలితాలు

కొత్తూరు : నివగాం రోడ్డులోని రాజ్‌శ్రీనివాస్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పిన్నింటి మోహన్‌రాజ్ 585, గంటికోట చరణ్ 580 మార్కులు సాధించారు. 57 మంది పరీక్షలు రాయగా, 57 మంది ఉత్తీర్ణులయ్యారు. 32 మంది 500 మార్కులు దాటిన ఉన్నారని డైరెక్టర్ బి.భూలక్ష్మి తెలిపారు.

మోహన్‌రాజ్ (585)

చరణ్ (580)

మెరిసిన 'శారద' విద్యార్థులు

ఎస్.సోమశేఖర్ (587)

కె.మేఘన (583)

బి.నవ్యశ్రీ (571)

ప్రజాశక్తి- పోలాకి

పోలాకిలోని శారద హైస్కూల్ విద్యార్థులు పదో తరగతి పరీక్షా ఫలితాల్లో సత్ఫలితాలు సాధించారు. ఎస్.సోమశేఖర్ 587, కె.మేఘన, 583, బి.నవ్యశ్రీ 571 మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించారు. అలాగే 550 పైబడిన వారు 8 మంది, 500 పైబడిన వారు పది మంది విద్యార్థులు మార్కులు సాధించారు. 38 మందికి 38 మందీ ఉత్తీర్ణులయ్యారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు డైరెక్టర్ కూన శ్రీకాంత్ దంపతులు, ఉపాధ్యాయులు అభినందించారు.

శ్రీచైతన్య ప్రభంజనం

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు

శ్రీవాణి (595)

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగరంలోని బలగలో ఉన్న శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. పాఠశాల విద్యార్థి తమ్మాన శ్రీవాణి అత్యధికంగా 595 మార్కులు సాధించి మొదటిస్థానంలో నిలిచింది. ద్వితీయ స్థానంలో 594 మార్కులతో ఎస్.రేవంత్, టి.మౌనిక, జి.భవేష్, పి.రామ్మోహన్, తృతీయ స్థానంలో 593 మార్కులతో ఎం.నవదీప్, 592 మార్కులతో కె.మమతశ్రీ, టి.భవ్య, 591 మార్కులతో పి.అదితి, జి.శ్వేత నిలిచారని పాఠశాల ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసరావు తెలిపారు. అదే విధంగా 580 మార్కుల పైబడి 28 మంది, 570 మార్కుల పైబడి 62 మంది, 550 మార్కుల పైబడి 103 మంది, 500 మార్కుల పైబడి 158 మంది సాధించారని తెలిపారు. కృషి, పట్టుదలతో వందకి వంద శాతం ఉత్తీర్ణత సాధించామని పాఠశాల రీజనల్ ఇన్‌ఛార్జి రామినాయుడు తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఉత్తరాంధ్ర ఎజిఎం ఎం.వి.సురేష్ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ బాలరాజు, డీన్ జగదీష్, అసిస్టెంట్ డీన్ రామ్మోహన్, సి ఇన్‌ఛార్జి మల్లేశ్వరరావు, ప్రైమరీ ఇన్‌ఛార్జి యామిని, ఇతర ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'నారాయణ' విజయకేతనం

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

నరసన్నపేట: ఈ ఏడాది పదో తరగతి పరీక్షా ఫలితాల్లో నరసన్నపేటలోని నారాయణ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారు. సనపల సౌమ్య 595, ఎన్.కృష్ణవర్షిని, పి.మోక్షదాత్రి, బి.నేహరాజ్, ఎస్.శ్రావ్య ఒక్కొక్కరు 594 మార్కులు, ఆలిక్బర్ 593, వి.నైన హాసిని, ఎస్.సంజిన ఒక్కొక్క రు 592, హెచ్.జస్మిత, ఎం.తనుజ ఒక్కొక్కరు 591, మెండ ధాత్రి 590 సాధించారు. 500 మార్కులు పైబడిన వారు 93 మంది సాధించారు. అలాగే 106 మందికి 106 మందీ పాసై శతశాతం ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ అల్లు రమేష్, ఎజిఎం ఐ.రమేష్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

'ప్రగతి' ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి- పోలాకి

ఎస్.కేశవరావు (586)

పదో తరగతి పరీక్షా ఫలితల్లో మండలంలోని పిర్యాగ్రహారం ప్రగతి హైస్కూల్ ఉత్తమ ఫలితాలు సాధించి తమ ప్రతిభను చాటుకుంది. ఇందులో సింగుపల్లి కేశవరావు 586, పుక్కల్ల అమృత 579, కరుకోల శివాని 577, ఇలపండ దివికుమార్ 576, బర్రి కార్తీక్ 576, మార్కులు సాధించారు. అలాగే 550 పైబడిన వారు 8 మంది, 500 పైబడిన వారు 19 మంది విద్యార్థులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు డైరెక్టర్ ఇలపండ గణపతిరావు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

సత్తా చాటిన 'సాయి విద్యామందిర్'

అభినందిస్తున్న ప్రిన్సిపాల్ లక్ష్మణరావు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగరంలోని పిఎన్ కాలనీలో ఉన్న శ్రీసాయి విద్యా మందిర్ విద్యార్థులు పది పరీక్షల్లో సత్తా చాటారు. వడ్డి రుషిత 594, ప్రేరిత 585, కపిల్ 577 మార్కులతో మెరుగైన ఫలితాలను అందుకున్నారు. 98శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ బి.లక్ష్మణరావు తెలిపారు. విజేతలుగా నిలచిన విద్యార్థులను పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ చౌదరి ధనలక్ష్మి, పేరెంట్స్ కమిటీ సెక్రటరీ పప్పల ఉపేంద్ర, పాఠశాల హెడ్ మిస్ట్రెస్ లక్ష్మి, అకడమిక్ అడ్వైజర్, విశ్రాంత హెచ్‌ఎం పైడి పాండు రంగారావు, అకడమిక్ ఇన్‌ఛార్జి కోటేశ్వరరావు, సిల్లా తవిటిరాజు, మేనేజర్ మహాలక్ష్మి, ఇతర ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది అభినందించారు.

'సూపర్ సిక్స్'పై ప్రచారం

ప్రజాశక్తి- శ్రీకాకుళం రూరల్

రానున్న ఎన్నికల్లో కూటమిని గెలిపించి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కూటమి అభ్యర్థులు రామ్మోహన్ నాయుడు భార్య శ్రీశ్రావ్య, గొండు శంకర్ సతీమణి స్వాతి శంకర్ పిలుపునిచ్చారు. సోమవారం ముద్దాడ రామకృష్ణ, ధనలక్ష్మి ఆధ్వర్యంలో నగరంలోని బ్యాంకర్స్ కాలనీ, రాజీవ్ నగర్‌లో నిర్వహించిన సూపర్ సిక్స్ ప్రచార కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఇంటింటి ప్రచారం నిర్వహించి టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేయబోయే సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి హయాంలో పసుపు కుంకుమ పథకంతో మహిళలకు బాబు ఆర్థిక భరోసాను కల్పిస్తే ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి అక్క చెల్లెమ్మల పసుపు కుంకుమలతో ఆడుకున్నారని విమర్శించారు. ఎంపీగా రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యేగా శంకర్‌లను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

శ్రీకాకుళం రూరల్: మండలం చాపురం, గోవిందపురానికి చెందిన 40 కుటుంబాలు సోమవారం టిడిపిలో చేరాయి. క్లస్టర్ ఇన్‌ఛార్జి అల్లు నరసయ్య ఆధ్వర్యంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ సమక్షంలో వీరంతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ బాబు పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్న నమ్మకంతో ప్రజలు టిడిపి వైపు చూస్తున్నారన్నారు. ఇప్పటికే బాబు సూపర్ సిక్స్ పథకాలు ప్రజాకార్షణ పొందాయన్నారు. అనంతరం పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి స్వాగతించారు. పార్టీలో చేరిన వారిలో అల్లు రమేష్, అల్లు జ్యోతీశ్వరరావు, మట్ట కేశవరావు, పెసల చక్రవర్తి, తిప్పాన శ్రీను, దుండు మల్లేష్, అంపోలు శ్యామ్, దివ్వల రమణ ఉన్నారు.

పార్టీలో చేరిన వారితో శంకర్

గెలిపిస్తే అభివృద్ధి చేస్తా

ప్రజాశక్తి- మందస

ప్రచారంలో మాట్లాడుతున్న గౌతు శిరీష

వచ్చే ఎన్నికల్లో తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష అన్నారు. మందస మండలం దున్నూరు పంచాయతీలో సోమవారం రాత్రి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మందసలో కొండలు మింగే వారికి ఓటు వేస్తారా? అభివృద్ధి చేస్తామని చెప్పిన వారికి ఓటు వేస్తారో మీరే ఆలోచన చేయాలన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే మందస మండలంలో ఉన్న రిజర్వాయర్లు పూర్తి చేసి పంట భూములకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. పాడైన రిజర్వాయర్లకు మరమ్మతులు చేపడతామన్నారు. వైసిపి నాయకులకు భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఎప్పుడూ ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉండి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బావన దుర్యోధన, లబ్బ రుద్రయ్య, రట్టి లింగరాజు, దాసరి తాతారావు పాల్గొన్నారు.

సిద్ధం సభను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి- నరసన్నపేట

టిడిపి మేనిఫెస్టును పార్టీ వెబ్‌సైట్ నుంచి తొలిగించిన నాయకుడు చంద్రబాబు అని, వందకు వంద శాతం అమలు చేసిన నాయకులు సిఎం జగన్మోహన్‌రెడ్డి అని వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ అన్నారు. స్థానిక ఎన్ఎఆర్ కళ్యాణ మంటపంలో పోలాకి, నరసన్నపేట మండలాల వైసిపి నాయకులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 24న టెక్కలిలో నిర్వహించనున్న సిద్ధం సభను విజయవంతం చేయాలని కోరారు. జగన్ ప్రభుత్వంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు. అని తరగతులకు మేలు కూర్చారని అన్నారు.

గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యం సిఎం జగనన్న సాకారం చేస్తారన్నారు. 14 ఏళ్ల పాలనలో చంద్రబాబు ప్రజలకు చేసింది శూన్యమని అన్నారు. బిసి సెల్ జోనల్ రాష్ట్ర ఇన్‌ఛార్జి డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య మాట్లాడుతూ రానున్న 20 రోజుల్లో కార్యకర్తలు కృష్ణదాస్ విజయానికి కృషి చేయాలని అన్నారు.

మాట్లాడుతున్న కృష్ణదాస్

కార్యక్రమంలో ధర్మాన రామదాసు, డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపిపి ఆరంగి మురళీధర్, ముద్దాడ భైరాగినాయుడు, జెడ్‌పిటిసి చింతు రామారావు, పిఎసిఎస్ అధ్యక్షులు పొన్నాన దాలినాయుడు, పొందర కార్పొరేషన్ చైర్మన్ రాజాపు అప్పన్న, సుడా చైర్మన్ కోరాడ చంద్రభూషణ గుప్త పాల్గొన్నారు.

ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

కేశవరావు పేట పంచాయతీ కింతలమిల్లు వద్ద జాతీయ రహదారిపై సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి కారు ఢీ కొట్టింది. ఈ రెండు వాహనాలు విశాఖపట్నం నుంచి శ్రీకాకుళం వెళ్తున్నాయి. ముందు వెళ్తున్న లారీని వెనక వెళ్తున్న కారు క్రాస్ చేసే సమయంలో లారీ పక్కకు రావటంతో కారు లారీ కిందకు దూసుకుపోయింది. ఆ సమయంలో కారులో ఎచ్చెర్ల మండలం పొన్నాడకు చెందిన గుంగు కృష్ణ ఆయన భార్య ఉన్నారు. ప్రమాద సమయంలో కారు బెలూన్ ఓపెన్ కావడంతో ఎటువంటి గాయాలు కాకుండా బయటపడటంతో ఊపిరి పీల్చుకున్నారు. కారు నుజ్జునుజ్జయింది. ఎచ్చెర్ల పోలీసులు వివరాలు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తమ్మినేని ఆస్తుల విలువ రూ.10 కోట్లు

ప్రజాశక్తి- ఆమదాలవలస

స్పీకర్, ఆమదాలవలస వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం ఆస్తులు విలువ రూ.10 కోట్ల 33 లక్షల 80 వేల 450 ఎన్నికల అపడ్ విట్‌లో ప్రకటించారు. సోమవారం నామినేషన్ దాఖలు చేసిన సీతారాం రిటర్నింగ్ అధికారి ఎం.నవీన్‌కు సమర్పించిన అఫిడవిట్‌లో తన పేరున రూ.84 లక్షల 33 వేల116 చరాస్తులు, రూ.2 కోట్ల 31 లక్షల 51 వేల 680 స్థిరాస్తులు, తన భార్య తమ్మినేని వాణిశ్రీ పేరున రూ.కోటి 49 లక్షల 62వేల 454 చరాస్తులు, రూ.5 కోట్ల 68 లక్షల 28 వేల 200 స్థిరాస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం తన చేతిలో రూ.3 లక్షల నగదు, భార్య వాణిశ్రీ చేతిలో రూ.2 లక్షల 75 వేలు ఉండగా తన పేరున తొగరాంలో 14 ఎకరాల ఆరు సెంట్లు భూమి, తన భార్య పేరున తొగరాం, తిమ్మాపురం, ఆమదాలవలసలో 4 ఎకరాల 84 సెంట్లు భూములు ఉన్నట్లు ధ్రువీకరించారు. తన వద్ద రూ.20 లక్షల 36 వేల 325 విలువ గల 285 గ్రాములు బంగారం, తన భార్య వద్ద 76,94,200 విలువ చేసే కేజీ 75 గ్రాముల బంగారం ఉందని, అలాగే 29 లక్షల పదివేల విలువ చేసే 32 కేజీల ఏడు గ్రాముల వెండి ఉన్నట్లు పేర్కొన్నారు. రూ.96 లక్షల 5 వేల 330 తనకు వారసత్వ సంపదగా రాగా, 46,81,950 కొనుగోలు చేసినట్లు, అలాగే భార్య వాణిశ్రీ రూ.4 కోట్ల 89 లక్షల 96 వేల 057 ఆస్తులు కొనుగోలు చేయడం జరిగిందని ఆఫిడవిట్‌లో పేర్కొన్న తమ్మినేని ఇంటర్ ఉత్తీర్ణత సాధించి డిగ్రీ బ్యాచిలర్ ఆర్ట్స్ అసంపూర్తిగా నిలిపివేసినట్లు తన విద్యార్హతను పేర్కొన్నారు.

నాలుగు నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి- రణస్థలం

సార్వత్రిక ఎన్నికల్లో భాంగా ఎచ్చెర్ల నియోజకవర్గానికి సంబంధించి రణస్థలం తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నాలుగు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎచ్చెర్ల నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.వి.లక్ష్మణమూర్తి తెలిపారు. కరిమజ్జి మల్లేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ తరపున నామినేషన్ దాఖలు చేశారు. అలాగే కరిమజ్జి రమేష్ కాంగ్రెస్ పార్టీ నుంచి డమ్మీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అలాగే కోనేటి నీలాచలం పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి నామినేషన్ దాఖలు చేశారు. బద్రి కొర్లయ్య జై భారత్ నేషనల్ పార్టీ నుంచి నామినేషన్ దాఖలు చేశారు.

'సూపర్ సిక్స్'పై ప్రచారం

పొందూరు: మండలం గోకర్ణపల్లిలో బాబూ ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా సోమవారం సూపర్ సిక్స్ పథకాలపై మాజీ సర్పంచ్ సీపాన అనిత ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటా తిరుగుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సీపాన పద్మ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

నామినేషన్ వేసిన తమ్మినేని

ప్రజాశక్తి- ఆమదాలవలస

ఆర్ఒ నవీన్‌కు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న సీతారాం

పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా తమ్మినేని సీతారాం నామినేషన్ దాఖలు చేసారు. సోమవారం ఉదయం తన స్వగృహం నుంచి బయలుదేరి తహశీల్దార్ కార్యాలయానికి చేరుకొని రిటర్నింగ్ అధికారి ఎం.నవీన్‌కు రెండు సెట్ల నామినేషన్ పత్రాలను సమర్పించారు. అలాగే ఆయన కుమారుడు తమ్మినేని చిరంజీవి నాగ్ ఒక సెట్ డమ్మీ నామినేషన్ వేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం నుంచి పాతినివారి వీధి మీదుగా మెయిన్ రోడ్ గుండా కొత్తకోటవారి వీధి వరకు కార్యకర్తలు, అభిమానులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో వైసిపి గెలుపును ఎవరూ ఆపలేరని, ప్రజలు ఇప్పటికే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అలాగే తన గెలుపును కూడా ఎవరూ ఆపలేరని మళ్లీ గెలిచి శాసనసభకు వెళ్లడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమానికి నాలుగు మండలాల నుంచి వైసిపి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు.

కాంగ్రెస్ అభ్యర్థి అన్నాజీరావు నామినేషన్

ప్రజాశక్తి - ఆమదాలవలస

ఆర్ఒ నవీన్‌కు నామినేషన్ పత్రాలను అందజేస్తున్న ఫోరం నాయకులు

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సనపల అన్నాజీరావు నామినేషన్ దాఖలు చేశారు. సోమవారం వన్ వే జంక్షన్ వద్దనున్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ఇండియా ఫోరం నాయకులు సిపిఎం కార్యవర్గ సభ్యులు భవిరి కష్ణమూర్తి, సిపిఎం మండల నాయకులు బొడ్డేపల్లి మోహనరావుతో కలిసి ర్యాలీగా తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని రిటర్నింగ్ అధికారి ఎం.నవీన్‌కు నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం అన్నాజీరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. సిపిఎం కార్యవర్గ సభ్యులు భవిరి కష్ణమూర్తి మాట్లాడుతూ రాష్ట్రానికి అన్యాయం చేసిన కేంద్రంలోని బిజెపిని, రాష్ట్రంలో బిజెపికి వత్తాసు పలుకుతున్న టిడిపి, జనసేన కూటమి, అలాగే వైసిపి పార్టీలను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇండియా కూటమి నాయకులు బొడ్డేపల్లి గోవింద గోపాల్, లఖినేని నారాయణరావు, గోవిందరావు, బొచ్చ వెంకటరమణ, ఇండియా కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగరంలోని విశాఖ బి.కాలనీలో ఉన్న అమర్ కౌముది స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్స్ పొన్నాడ మధు, పొన్నాడ ప్రవీణ్, పొన్నాడ, రమణమూర్తి, మాధవి, రాజేశ్వరి అతిథులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే, సైన్స్ డే, మ్యాథ్స్ డే, స్వాతంత్రం వేడుకలు ఏటా జరుపు కోవడం ఆనందదాయకమన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ జయంతి సూర్యకుమారి మాట్లాడుతూ విద్యార్థులు ఏడాది మొత్తం చదువుతో బిజీగా ఉంటారని, ఊరట కలిగించడానికి, పిల్లల్లో నైపుణ్యం పెంచడానికి చదువుతో పాటు విజ్ఞానం, ఆనందమయమైన కార్యక్రమాలు ఎంతో అవసరమన్నారు. పీజీ చేసే వారికి ఇచ్చే పట్ట పాఠశాలలో ప్రీ ప్రైమరీ నుంచి ప్రైమరీలోకి వెళ్తున్న విద్యార్థులకు ఈ పట్టాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి.లావణ్య, ఆర్.స్రవంతి, జి.ఉషా, ఎం.యమున, జి.శ్రీవల్లిక, ఆర్.భారతి, పి.జయశ్రీ, ఎస్ రవణమ్మ, ఎమ్.సుగుణ పాల్గొన్నారు.

సెలబ్రేషన్స్‌లో పాల్గొన్న విద్యార్థులు

మరో అవకాశం ఇవ్వాలి

ప్రజాశక్తి- లావేరు

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మురపాక, చిన్నమురపాక పంచాయతీల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టి సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి దేశంలోనే ఆదర్శంగా నిలిచారని, సంక్షేమం, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారన్నారు. ప్రతిఒక్కరు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి ఆర్.బాలకృష్ణ జెడ్‌పిటిసి సీతంనాయుడు, నాయకులు మీసాల శ్రీనివాసరావు, బాలి శ్రీనువాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్ కుమార్

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని, మొక్కలు నాటడం ద్వారా ఉష్ణోగ్రతలను తగ్గించడానికి వీలుంటుందని జిల్లా విద్యాశాఖాధికారి కె.వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దరిత్రీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ర్యాలీని ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోందని, అందువలన ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉప విద్యాశాఖాధికారి ఆర్.విజయకుమారి హాజరై మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఎఎంఒ జి.లక్ష్మీ నారాయణ, ఎపిఎన్‌జిసి జిల్లా కో-ఆర్డినేటర్ పూజారి గోవిందరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బకాయిలు తక్షణమే చెల్లించాలి

శ్రీకాకుళం అర్బన్ : ఉపాధి హామీ సిబ్బంది వేతన బకాయిలు తక్షణమే చెల్లించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అద్యక్ష, కార్యదర్శులు సిర్ల ప్రసాద్, గంగరాపు సింహాచలం డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది 3 నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధిహామీ పథకం అమలు చేయడంలో ఉపాధిహామీ సిబ్బంది కీలకంగా వ్యవహరిస్తున్నారని, అడిగిన వారందరకి పనులు కల్పించి ఉపాది చూపుతున్న సిబ్బంది గత మూడు నెలలుగా వేతనాలు అందక అప్పులు చేసి జీవిస్తున్నారన్నారు. కనీస వేతనం అమలు చేయడం మరచిన పాలకులు కనీసం ప్రస్తుతం ఇస్తున్న వేతనాలు సక్రమంగా ఇవ్వకపోవడం అన్యాయమని, జిల్లా ఉపాధి హామీ పథకం పిడి జోక్యం చేసుకొని ఉపాధి సిబ్బంది వేతన బకాయిలు తక్షణమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

ముమ్మరంగా వాహనాల తనిఖీ

రణస్థలం : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జె.ఆర్.పురం సిఐ గోపాలరావు, ఎస్ఐ రామారావు ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాల తనిఖీ చేపట్టారు. పైడి భీమవరం, రామతీర్థం జంక్షన్, తహశీల్దార్ కార్యాలయం రోడ్డు వద్ద తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు ఉదయం నుంచి రాత్రి వరకు కొనసాగిస్తున్నారు. ఎన్నికల నేపథ్యంలో వాహనాల్లో నగదు, మద్యం వంటివి తరలిస్తారని ముందు జాగ్రత్తగా తనిఖీలను ముమ్మరం చేశామని పోలీసులు తెలిపారు. మద్యం, నగదు, బంగారం, వెండి వస్తువులు బిల్లులు లేకపోయినా, సరైన ఆధారాలు చూపించకపోతే సీజ్ చేయడం జరుగుతుందన్నారు.

మూడు నామినేషన్లు దాఖలు

ఆమదాలవలస: స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం మరో మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. బహుజన్ సమాజ్ పార్టీ తరపున శ్రీకాకుళం రూరల్ మండలం సిద్దిపేట గ్రామానికి చెందిన లాస సోమేశ్వరరావు, ఇండిపెండెంట్ అభ్యర్థిగా బూర్జ మండలం గుత్తావల్లికి చెందిన సనపల సురేష్ కుమార్, అలాగే పురపాలక సంఘం 6వ వార్డు నాదానపురంకు చెందిన గురుగు రేవతి జాతీయ చేతివృత్తుల ఐక్య వేదిక పార్టీ తరఫున మూడు నామినేషన్‌లను రిటర్నింగ్ అధికారి ఎం.నవీన్‌కు సమర్పించారు.

ఆత్మీయ సమావేశం

రణస్థలం : మండలం బంటుపల్లి పంచాయతీ కంబాలపేటలో బంటుపల్లి వైసిపి నాయకులతో ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ సోమవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంటుపల్లి పంచాయతీ అభివృద్ధికి సహకరిస్తానని, కార్యకర్తలకు అండగా నిలుస్తానన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎంపిపి ప్రతినిధి పిన్నింటి సాయికుమార్, జెడ్‌పిటిసి టొంపల సీతారాం, పార్టీ మండలఅధ్యక్షులు మహంతి పెద్ద రాము నాయుడు, జెసిఎస్ ఇన్‌ఛార్జి చిల్ల వెంకటరెడ్డి, వైస్ ఎంపిపి రాయపురెడ్డి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత దంత వైద్య శిబిరం

గార : శ్రీకూర్మంలో అమ్మ డాబా, మారుతి మెడికల్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీకాకుళం విజయ మల్టీ డెంటల్ ఆస్పత్రి సహాయంతో మెగా ఉచిత దంత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని డా.సనపల చంద్రశేఖర్ ప్రారంభించారు. 160 మందికి పరీక్షలు చేశామని, వారికి అవసరమైన మందులను ఉచితంగా అందించామన్నారు. కార్యక్ర మంలో ఉయ్యాల కృష్ణ, ఆస్పత్రి స్పెషలిస్ట్ డాక్టర్ కింజరాపు వేదవ్యాస్, మారుతి మెడికల్ సతీష్, ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం ఎస్.సాంబశివరావు, డెంటల్ ఆస్పత్రి సిబ్బంది, ఎస్.ఎస్.రెహమాన్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

తీర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి- పోలాకి

మండలంలో తీరప్రాంత గ్రామాలైన గుప్పిడిపేట, గుల్లవానిపేట, జోగంపేట, కొత్తరేవు తదితర గ్రామాల్లో సోమవారం ఉమ్మడి కూటమి ఎంపీ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి బగ్గు రమణమూర్తి సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి టిడిపి అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. బాబును మళ్లీ గెలిపిద్దామంటూ నినాదాలు చేస్తూరు. కోస్త ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మరథం పట్టారు. రాష్ట్ర భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని మే 13 న జరగబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఎం.వెంకట అప్పలనాయుడు, డిసిసిబి మాజీ అధ్యక్షులు డోల జగన్, ధర్మాన తేజ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న రామ్మోహన్ నాయుడు, రమణమూర్తి

అవగాహన కల్పిస్తున్న నూరుల్ కమర్

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

ప్రజాశక్తి- నందిగాం

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రశాంతంగా జరిగే విధంగా ఓటర్లు సహకరించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ అన్నారు. మండలంలోని సుభద్రాపురంలో ఓటు హక్కుపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరిగేందుకు అందరూ సహకరించాలని, ఓటు తమ హక్కుని, దానిని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ట్రైనీ డిఎస్‌పి సిహెచ్.రాజా, టెక్కలి సిఐ సూర్యచంద్ర మౌళి, ఎస్‌ఐ మహమ్మద్ అమిరాలి పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న శృతి

విజయ కుమార్తె ప్రచారం

ఇచ్ఛాపురం : సాధారణంగా ఎన్నికల్లో భర్త కోసం భార్య, భార్య కోసం భర్త, తండ్రి కోసం కుమారుడు ఎన్నికల ప్రచారం చేస్తుంటారు. కానీ ఇచ్ఛాపురంలో వైసిపి అభ్యర్థి పిరియా విజయ విజయం కోసం ఆమె కుమార్తె నడుం బిగించి ఎన్నికల ప్రచారం నిర్వహించడం అందరికీ ఆకట్టుకుంది. మెల్యే అభ్యర్థి పిరియా విజయ కుమార్తె పిరియా శృతి మున్సిపాలిటీ పరిధిలోని 12, 13 వార్డుల్లో సోమవారం రాత్రి ఇంటింటా ఎన్నికలు ప్రచారం చేపట్టారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్, ఎమ్మెల్యే అభ్యర్థి విజయను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, టౌన్ పార్టీ అధ్యక్షులు బలివాడ ప్రకాష్‌పట్నాయక్, సాలిన ఢిల్లీరావు, తాడి ఆదిరెడ్డి, కాళ్ల సత్యం, కాళ్ల మనోజ్, జగన్నాయకులు, చాట్ల తిరుపతి, నీలాపు ఢిల్లీరావు పాల్గొన్నారు.

స్వతంత్ర అభ్యర్థి నామినేషన్

ఇచ్ఛాపురం : నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు మూడు నామినేషన్ దాఖలు చేశారు. కంచిలి మండలంలో బెల్లుపడ డి.జి.పురానికి చెందిన మురిపాల లక్ష్మి స్వతంత్ర అభ్యర్థిగా సోమవారం రిటర్నింగ్ అధికారి సుదర్శన్‌దొరకు తన నామినేషన్ పత్రాన్ని అందజేశారు. ఇంకా ప్రధాన రాజకీయ పార్టీలు వైసిపి, టిడిపి, కాంగ్రెస్ అభ్యర్థులు నామినేషన్లు వేయలేదు. ఈ నెల 24న టిడిపి అభ్యర్థి బెందాళం అశోక్ నామినేషన్ వేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

కామరాజుకు సన్మానం

సోంపేట : విద్యార్థుల భవిష్యత్‌కు, తాను పనిచేసిన పాఠశాలల అభివృద్ధికి శ్రమించిన గొర్లె కామరాజు మాస్టారి సేవలు ఆదర్శమని ఉప్పలం, మామిడిపల్లి సర్పంచ్‌లు బట్టి మాధవరావు, పాతిని శేషగిరి అన్నారు. మండలంలోని నడుమూరు ఉన్నత పాఠశాలలో కామరాజు ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ ఏప్రిల్ 30న ఉద్యోగ విరమణ పొందారు. ఈ మేరకు స్థానిక పాఠశాల ఆవరణలో సోమవారం అభినందన సభ నిర్వహించారు. ఇందులో భాగంగా కామరాజు మాస్టారు దంపతులకు దుశ్శాలువ కప్పి సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకుడు లండ బాబురావు, గార రాజేష్, అనిల్ కుమార్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కామరాజు దంపతులను సన్మానిస్తున్న గ్రామస్తులు

అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

వడదెబ్బపై అవగాహన

నౌపడ : సంతబొమ్మాళి మండలం నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యాన వడదెబ్బ, వడదెబ్బ లక్షణాలు జాగ్రత్తలపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు నందిని, పరిమళ మాట్లాడుతూ ఈ వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఉదయం 10 నుంచి 4 గంటల మధ్యలో పనులకు వెళ్లరాదని సూచించారు. వడదెబ్బ లక్షణాలు చెమట పట్టకపోవడం శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణుకు పుట్టడం, అపస్మారకంలోకి వెళ్లారని వివరించారు. వడదెబ్బ తగలకుండా తరచూగా తాగునీరు, మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరి నీళ్లు, పళ్ల రసాలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితిలో ఎండలోకి వెళ్లేటప్పుడు టోపీ ధరించడం, గొడుగు, తెలుపు కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. ప్రభుత్వాస్పత్రుల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎవరైనా వడదెబ్బకు గురైతే ఆస్పత్రిలో సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఇఒ గోవిందరావు, సూపర్‌వైజర్ మోహన్, ఎల్.టి.విజయ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి

ప్రజాశక్తి- కవిటి

వచ్చే ఎన్నికల్లో ఇచ్ఛాపురం నియోజకవర్గం నుంచి తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని వైసిపి అభ్యర్థి, జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ కోరారు. ఈ మేరకు ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్‌తో కలిసి బి.జి.పుట్టుగ లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జెడ్‌పి చైర్‌పర్సన్ హోదాలో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశామని అన్నారు. ఈసారి ఆదరించి అక్కున చేర్చుకుంటే అందరికీ అండగా ఉంటానని అన్నారు.

ప్రచారం చేస్తున్న విజయ

ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

భూమిని రక్షించుకుందాం

ప్రజాశక్తి- పలాస

భూమిని రక్షించుకోవడం ద్వారానే జీవ రాశి మనుగడకు సాధ్యమవుతుందని బ్రాహ్మణతర్లా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొర్ల వైకుంఠరావు అన్నారు. మండలంలోని బ్రాహ్మణతర్లా ఉన్నత పాఠశాలలో జాతీయ హరితదళ్ క్లబ్, జూనియర్ రెడ్‌క్రాస్ క్లబ్ ఆధ్వర్యాన సోమవారం ధరిత్రి దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు గ్లోబ్‌ని చేతులతో పట్టుకొని దాని చుట్టూ మానవహారం ఏర్పడ్డారు. భూమిని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూమిపై మాత్రమే జీవరాశి మనుగడ సాగించడానికి అవకాశముందని అన్నారు. ఇతర గ్రహాలపై ఇందుకు అనుకూలమైన వాతావరణం లేదన్నారు. సమస్త జీవ కోటి భారాన్ని మోసేది భూమి అన్నారు. భూమి పరిరక్షణ కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకోకపోయినా పర్వాలేదని, భూమికి హాని కలిగించే పరిస్థితులు తీసుకు రావద్దని అన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నేషనల్ గ్రీన్ కోర్ క్లస్టర్ సమన్వయకర్త కె.శ్రీనివాసరావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి- పలాస

పలాస టిడిపి కార్యాలయంలో సోమవారం వజ్రపుకొత్తూరు మండలం కొండూరు పంచాయతీ గర్తంవానిపేటకు చెందిన 15 కుటుంబాలు టిడిపి సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్న చౌదరి సమక్షంలో వైసిపి నుంచి టిడిపిలో సోమవారం చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గర్తం భారతమ్మ, గర్తం తులసమ్మ, గర్తం సుశీల, గర్తం సుందరమ్మ, గర్తం వరలక్ష్మి, కొయ్యల శాంతమ్మ కొయ్యల మల్లేష్, గర్తం గంగాధర్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి చిట్టిబాబు, అధ్యక్షుడు అప్పల రాజు, కోనారి కిరణ్‌కుమార్, గర్తం దానయ్య, మదనాల దుర్యోధన, గర్తం కొండలరావు, కోనారి శివకృష్ణ పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వారితో వెంకన్న చౌదరి

క్రీడా దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి- కవిటి

మండలంలోని మాణిక్యపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఉదారత చాటుకున్నారు. పాఠశాలలో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులకు సోమవారం క్రీడా దుస్తులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత, పిఇటి మహంతి, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది, పాఠశాలలో 2013లో చదివిన విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థిని ఆత్మహత్య

కోటబొమ్మాళి: మండలంలోని విశ్వనాథపురం పంచాయతీ సీతారాంపురానికి చెందిన 10వ తరగతి విద్యార్థిని వజ్రగడ్డి జానకి (16) ఆత్మహత్య చేసుకుంది. సోమవారం విడుదలైన పరీక్షా ఫలితాల్లో తప్పిపోవడంతో మనస్తాపానికి గురైంది. దీంతో ఇంట్లో ఫ్యాన్ కొక్కానికి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. వివరాల్లోకి వెళ్తే... నందిగాం మండలంలోని ఎపిఎస్‌డబ్ల్యుఆర్‌ఇ పాఠశాలలో పదో తరగతి చదివింది. పది ఫలితాల్లో ఒక సబ్జెక్ట్ తప్పిపోయింది. దీంతో మనస్తాపానికి గురై మధ్యాహ్నం కొత్త ఇంటిలో నిద్రిస్తానని తల్లి సరోజనమ్మ చెప్పి వెళ్లిపోయింది. తన స్నేహితురాలు వచ్చి జానకి గురించి అడుగగా... కొత్త ఇంటి వద్ద ఉందని ఆమె తల్లి చెప్పింది. స్నేహితురాలు వెళ్లి చూసే సరికి ఫ్యానుకు ఉరివేసుకొని కనిపించాడు. వెంటనే ఆమె తల్లికి చెప్పింది. గ్రామస్తుల సహకారంతో కిందకు దించగా... అప్పటికే మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి వెళ్లి పరిశీలించారు. ఎస్‌ఐ షేక్‌మహ్మద్ ఆలీ కేసు దర్యాప్తు చేస్తున్నారు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

వ్యక్తికి తీవ్ర గాయాలు

పలాస : మండలంలోని కిష్టుపురం సమీపంలో యశ్వంత్ పూర్ సూపర్ ఫాస్టు ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణిస్తున్న కలకత్తాకు చెందిన మొయిరుద్దీన్ ఖాలి సోమవారం జారిపడ్డాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు గ్లో సంస్థ అంబులెన్స్‌లో పలాస ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం జిల్లా సర్వజనాస్పత్రికి రిఫర్ చేశారు. రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అభివృద్ధే శిరీష లక్ష్యం

పలాస: పలాస నియోజకవర్గం అభివృద్ధే గౌతు శిరీష లక్ష్యమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు అన్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో జెడ్‌పి హెచ్ హైస్కూల్ రోడ్, నిత్యానంద నగర్, రెల్లివీధి, సుభద్రనగర్, ఆర్కే పోలీస్ కాలనీలో సోమవారం గౌతు శిరీష, ఎంపీ అభ్యర్థి రామ్మోహన్ నాయుడును గెలిపించాలని ఇంటింటా ప్రచారం సోమవారం చేపట్టారు. కార్యక్రమంలో టిడిపి బిసిసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లొడగల కామేశ్వరరావు, కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్, గురిటి సూర్యనారాయణ, కొండాల దనేశ్వరరావు, కోరికన శంకర్, మల్లా శ్రీనివాసరావు, టంకాల రవిశంకర్ గుప్తా, కొత్త సత్యం, పాలవలస వైకుంఠరావు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొర్రాయి బాలకృష్ణ, జనసేన నాయకులు అట్టడ వాసు, హనుమంతు మురళీధర్, ఉమాకాంత్ పాల్గొన్నారు.

నేటి నుంచి క్రికెట్ పోటీలు

సంతబొమ్మాళి: మండలంలోని ఉమిలాడలో ఉన్న అసిరితల్లి గ్రామ దేవత పండగ మహోత్సవాలు సందర్భంగా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఈ నెల 23 నుంచి ఉత్తరాంధ్ర క్రికెట్ ప్రీమియర్ లీగ్ నిర్వహించనున్నామని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ బహుమతి రూ.50 వేలు, ద్వితీయ బహుమతి రూ.30 వేలుతో పాటు షీల్డ్ అందజేస్తామని అన్నారు. టోర్నమెంట్‌లో పాల్గొవాలనుకున్న వారు ఈ నంబర్లను 8919514974, 8374218780 సంప్రదించాలని కోరారు.

జనసేన మండల కమిటీ నియామకం

కోటబొమ్మాళి: జనసేన పార్టీ కోటబొమ్మాళి మండల కమిటీ నియామకం ఆ పార్టీ ప్రధాన నాయకుడు ఎన్.మనోహర్ సోమవారం చేపట్టారు. మండల కమిటీ అధ్యక్షులు తెలగవలస ప్రసాద్, పిల్లల చందు, ప్రధాన కార్యదర్శులుగా ఇలపండ రమేష్, గంగ వినోద్, పైడిశెట్టి సంతోష్, లండ పవన్‌కుమార్, కార్యదర్శులుగా గేదెల శ్రీనివాసరావు, లక్ష్మీపలి సైన, కొర్రాయి లక్ష్మణ్, బోర రవికుమార్, యర్లాగుల అజయ్, సింగారి రాజేష్, లింగుబేరి ప్రసాదరావు, చిన్నాల సాయిదిలీప్, సంయుక్త కార్యదర్శులుగా కూర్మాపు శ్రీనివాసరావుతో పాటు తదితరులను నియమించారు. తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పజెప్పిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు, టెక్కలి నియోజకవర్గ జనసేన నాయకులు పల్లి కోటేశ్వరరావుకు రుణపడి ఉంటామని కమిటీ సభ్యులు తెలిపారు.

ఎన్నికైన మండల కమిటీ సభ్యులు

అట్టహాసంగా రెడ్డి శాంతి నామినేషన్

ప్రజాశక్తి- పాతపట్నం

పాతపట్నం నియోజ కవర్గం లో వైసిపి ఎమ్మెల్యే రెడ్డి శాంతి అట్టహాసంగా సోమవారం నామినేషన్ వేశారు. ముందుగా స్థానిక నీలమణి దుర్గ అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. అన ంతరం వైసిపి కార్యాలయం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకూ జనసందోహం మధ్య ర్యాలీ నిర్వహించారు. అనంతరం మధ్య హ్నం ఒంటి గంటకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, తహశీల్దార్ రామరాజుకు నామినేషన్ దాఖలు చేశారు. కార్యక్రమంలో నరసన్న పేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి తమ్ముడు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, ఆమె ఇద్దరు కుమారులు, నాయకులు కార్య కర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ వేస్తున్న రెడ్డి శాంతి

ర్యాలీగా వెళ్తున్న రెడ్డి శాంతి

మాట్లాడుతున్న సూరిబాబు

రేపు ధర్మాన నామినేషన్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

వైసిపి శ్రీకాకుళం అసెంబ్లీ అభ్యర్థిగా ధర్మాన ప్రసాదరావు 24న నామినేషన్ వేయనున్నారని, ఈ కార్యక్రమానికి నియోజకవర్గ నలుమూలల నుంచి వైసిపి శ్రేణులు తరలి రావాలని కళింగ కోమటి కార్పొరేషన్ చైర్మన్ అందవరపు సూరిబాబు పిలుపునిచ్చారు. నగరంలోని టౌన్‌హాల్‌లో సోమవారం విలేకరులతో మాట్లాడారు. శ్రీకాకుళం రూరల్, గారతో పాటు నగరంలోని 50 డివిజన్లలో విస్తృతంగా పర్యటించి ప్రచారాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. బుధవారం ఉదయం 80 అడుగుల రోడ్డు మీదుగా కలెక్టరేట్, వాంబే కాలనీ వరకు ధర్మన ప్రసాదరావు ర్యాలీ జరుగుతుందని, వాంబే కాలనీ వద్ద కార్యకర్తలు, ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడతారన్నారు. అలాగే ఈ నెల 23న సిఎం జగన్‌మోహన్ రెడ్డి జిల్లా పర్యటనకు వస్తున్న నేపథ్యంలో పైడి భీమవరంలో ధర్మాన కృష్ణదాస్ నాయకత్వాన స్వాగతం పలికేందుకు ప్రజలంతా తరలి రావాలని కోరారు. సమావేశంలో వైసిపి రూరల్ మండల అధ్యక్షులు చిట్టి జనార్ధనరావు, గారమండల అధ్యక్షులు పీస గోపి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శిమ్మ రాజశేఖర్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఎంవి స్వరూప్, నగర అధ్యక్షులు సాధు వైకుంఠం, మైనార్టీ సెల్ నాయకులు ఎంఎ బేగ్, ఎస్‌సి సెల్ విభాగం నాయకులు పొన్నాడ రుషి, మండవిల్లి రవి, కొండబాబు పాల్గొన్నారు.

'ప్రజాగళం' జయప్రదం చేయాలి

ప్రజాశక్తి- ఆమదాలవలస

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మంగళవారం పాల్గొనే ప్రజాగళం కార్యక్రమం లో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ కోరారు. పట్టణంలో సాయంత్రం 4 గంటలకు నిర్వహించే ప్రజాగళం కార్యక్రమానికి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తిమ్మాపురం గ్రామం వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు హెలికాప్టర్‌లో చేరుకొని అక్కడి నుంచి పార్వతీశం పేట రోడ్డు మీదుగా రోడ్‌షో నిర్వహించుకుంటూ కృష్ణాపురం జంక్షన్‌కు చేరుకుంటారని తెలిపారు. అక్కడ ప్రజాగళం సభలో ఆయన పాల్గొని మాట్లాడుతారన్నారు. కార్యక్రమానికి నియోజకవర్గంలోని నాలుగు మండలాల టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

డా. బి.ఆర్. అంబేద్కర్ యూనివర్శిటీ, అనుబంధ కళాశాలల్లో పీజీ నాలుగో సెమిస్టర్, ఎల్‌ఎల్‌బి (మూడేళ్లు, ఐదేళ్లు) ఒకటో సెమిస్టర్ పరీక్షలు సోమవారం ప్రారంభ మయ్యాయి. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్షలు నిర్వహించారు. కేంపస్ కేంద్రంగా జరుగుతున్న ఈ పరీక్షలను వర్శిటీ రెక్టార్, పరీక్షల ఛీఫ్ (ఆర్ట్స్) ఆచార్య బి.అడ్డయ్య పరిశీలించారు. ఎటువంటి మాస్ కాపీయింగ్ లేకుండా పరీక్షలను నిర్వహించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. తాగునీరు అందుబాటులో ఉంచాలని, పరిసరాలు, మరుగుదొడ్లు పరిశు భ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఆర్ట్స్ లా కోర్సులకు 383, సైన్స్ కోర్సులకు 314 మంది మొదటిరోజు పరీక్షలకు హాజరయ్యారు. పీజీ డిప్లమో ఇన్ యోగా రెండో సెమిస్టర్ పరీక్షలను మధ్యాహ్నం పూట నిర్వహించగా 15 మంది హాజరయ్యారు. పరీక్షల ఛీఫ్ (సైన్స్) డా. కె. స్వప్నవాహిని, ఆయా కళాశాలల అసిస్టెంట్ ప్రిన్సిపాళ్లు డా.ఎస్.శ్రీనువాస్, డా. జి.పద్మారావు తదితరులు ఈ పరీక్షలను పర్యవేక్షించారు.

మోడల్ ఎంసెట్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి- శ్రీకాకుళం

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) ఆధ్వర్యంలో ఈనెల 17, 18, 19 తేదీల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులకు నిర్వహించిన మోడల్ ఎంసెట్ ఫలితాలు సోమవారం ఆర్ఐఒ. పి.దుర్గారావు ఫలితాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌ఎఫ్‌ఐ అంటే విద్యార్థుల కోసం పోరాటాలు, ఉద్యమాలు మాత్రమే కాకుండా వారికి పరీక్షలు అంటే భయం పోగొట్టే వాళ్లని, భవిష్యత్ పరీక్షలకు ఈ మోడల్ ఎంసెట్ ఒక ప్రామాణికంగా ఉంటుందన్నారు. అలాగే విద్యార్థుల్లో ఉండే ప్రతిభను వెలికితీసి వారిలో సృజనాత్మకత శక్తిని పెంపొందించే దిశలో ఎస్‌ఎఫ్‌ఐ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి బి.హరీష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 2,500 మంది విద్యార్థులు పరీక్ష రాశారని, దీనివలన వారు భవిష్యత్‌లో రాయబోయే ఎంసెట్‌కు ఇది ఒక ప్రామాణికంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు డి.చందు, గర్ల్స్ కన్వీనర్ రేవతి పాల్గొన్నారు.

మోడల్ ఎంసెట్ ఫలితాలు విడుదల చేస్తున్న ఆర్ఐఒ, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

పలాస జనసంద్రం

అప్పలరాజు నామినేషన్

ప్రజాశక్తి- పలాస

పలాస నియోజకవర్గం వైసిపి అభ్యర్థి డాక్టర్ సీదిరి అప్పలరాజు సోమవారం జన జాతర మధ్య అట్టహాసంగా నామినేషన్ వేశారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో నామినేషన్ వేసేందుకు ఆయన నివాసం ఉంటున్న గాయత్రి మాన్సన్ ఎస్టేట్ లోని తన స్వగృహంలో భార్య శ్రీదేవితో కలిసి పూజలు చేశారు. అనంతరం కాశీబుగ్గ టికెఆర్ కళ్యాణ మండపం వద్దకు చేరుకున్నారు. అక్కడ నుంచి కాశీబుగ్గ మూడు రోడ్లు కూడలి మీదుగా ఎంపీ అభ్యర్థి పేడాడ తిలక్‌తో కలిసి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అప్పలరాజు తన సోదరులు సీదిరి త్రినాథ్, సీదిరి చిరంజీవులు, పలాస-కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, వైసిపి నాయకులు హనుమంతు వెంకటరావులు వెంట వచ్చారు. అనంతరం రెండు సెట్ల నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్‌డిఒ భరత్ నాయక్‌కు అందజేశారు. అలాగే ఆయన సతీమణి శ్రీదేవి వెంట సుజాత పండా, దొక్కరి దానయ్య, పాలిన శ్రీనివాస్‌లు రాగ, ఒక సెట్ నామినేషన్ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు పైల చిట్టి, పాలిన శ్రీనివాస్ యాదవ్, దువ్వాడ మధుకేశ్వరావు, బొర బుజ్జి, చంద్రశేఖర, మందస మండల అధ్యక్షులు దొక్కరి దానయ్య, మామిడి నర్సింహమూర్తి, రాకేష్ రెడ్డి, డబ్బీరు భవానీశంకర్, బెల్లాల శ్రీను, ఉంగ సాయికృష్ణ, కొర్రాయి శ్రీకాంత్, మల్లా రవి, పోతనపల్లి హరి, చింతాడ మాధవరావు, దున్న సత్యం, అగ్గున సూర్యారావు, అందాల శేషగిరి పాల్గొన్నారు.

ర్యాలీగా వస్తున్న అప్పలరాజు

నామినేషన్ వేస్తున్న అప్పలరాజు

ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

- ఘనంగా అచ్చెన్నాయుడు నామినేషన్
- జనసంద్రంగా మారిన టెక్కలి

ప్రజాశక్తి- టెక్కలి

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని, ప్రజాసంక్షేమం కనుమరు గయిందని, విలువలు లేని వ్యక్తులు రాజకీయాల్లోకి రావడం నాశనమైందని టెక్కలి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం నామినేషన్ వేసిన అనంతరం అంబేద్కర్ కూడలి వద్ద బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నందమూరి తారక రామారావు వంటి మహోన్నత వ్యక్తి స్థాపించిన తెలుగుదేశం పార్టీకి రాష్ట్ర అధ్యక్షులుగా ఉండడం గర్వ కారణమన్నారు. ఎన్‌టిఆర్‌ను ఆశీర్వది ంచిన టెక్కలి ప్రజలు తనని రెండు సార్లు ఆశీర్వదించారని, ముచ్చటగా మూడోసారి ఆదరించాలని ఓటర్లను కోరారు. టెక్కలి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశానని అన్నారు. పార్లమెంట్‌కి రెండుసార్లు ఎంపీగా పంపిన కింజరాపు రామ్మోహన్ నాయుడుని మరలా మూడోసారి పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ వైసిపి పాలనలో అధోగతి పాలైన రాష్ట్రాన్ని కాపాడలంటే ఒక్క టిడిపి మిత్రపక్షమైన పార్టీల వల్లే సాధ్యమవుతుందని అన్నారు. నామినేషన్ సందర్భంగా మండలంలోని అక్కవరం వరకు చైతన్యరథంపై వచ్చారు. అనంతరం టెక్కలి సబ్‌కలెక్టర్ కార్యాల యానికి చేరుకుని ఎన్నికల రిటర్నింగ్ అధికారి నూరుల్ కమర్‌కు నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ సందర్భంగా తరలివచ్చిన వేలాది మంది అభిమానులు, కార్యకర్తలు ఎండల ధాటికి డీలా పడ్డారు. ఒకానొక దశలో ఎండల తీవ్రత వల్ల చెల్లాచెదురయ్యారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి కణితి కిరణ్‌కుమార్, బగాది శేషగిరి, పినకాన అజయ్‌కుమార్, జీరు భీమారావు, బోయిన గోవిందరాజు, రమేష్ పాల్గొన్నారు.

నామినేషన్ వేస్తున్న అచ్చెన్నాయుడు

మాట్లాడుతున్న అచ్చెన్నాయుడు